

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఉమ్మడి వరంగల్

హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

ఆదివారం | 25 | జనవరి | 2026 | పేజీలు : 18


## ఆర్టీసీ బస్సులో ప్రయాణం... అరగంటలోనే మేడారం

# తల్లుల దర్శనం



మేడారంలో తాత్కాలిక ఆర్.టి.సి. బస్టాండ్ ప్రారంభం

భక్తులు, ప్రజలకు శాశ్వత రవాణా సౌకర్యాలే లక్ష్యం

రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, మంత్రి సీతక్క వెల్లడి

మేడారం జాతర-2026కు చారిత్రాత్మక రవాణా మౌలిక వసతులు

మేడారం, జనవరి 24 (మేజర్ న్యూస్ సూర్య) : కుంభమేళా తరహాలో ఈసారి జరిగే మేడారం సమ్మక్క సారలమ్మ తల్లుల జాతరకు మహిళలకు ఉచిత రవాణా సౌకర్యం అందిస్తున్నామని రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ప్రజా పాలనలో భాగంగా అధికారంలోకి వచ్చిన 48 గంటల్లోనే మహిళలకు ఉచిత రవాణా సౌకర్యం అందించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందని, ఇందులో భాగం గానే గతంలో లాగానే ఈ మేడారం జాతరకు సైతం మహిళలకు ఆర్టీసీ బస్సులో మిగతా 2లో..



## వేం నరేందర్ రెడ్డి కేసముద్రం మండల వాసుడు కావడం

# ప్రజల అదృష్టం

కేసముద్రంలో జరుగుతున్న అభివృద్ధి పనులు చూసి వేం నరేందర్ రెడ్డిని అభినందిస్తున్నా

కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఎన్నో కార్యక్రమాలు చేపట్టాం

రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్

రూ.137 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్,ధనసరి సీతక్క, వాకిటి శ్రీహరి, సీఎం సలహాదారులు వేం నరేందర్ రెడ్డి

కేసముద్రం,జనవరి 24, మేజర్ న్యూస్ (సూర్య): సీఎం సలహాదారులు వేం నరేందర్ రెడ్డి కేసముద్రం మండల వాసుడు కావడం ప్రజలు చేసుకున్న అదృష్టమని, కేసముద్రం మండలంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి వేం నరేందర్ రెడ్డిని మనసారా అభినందిస్తున్నానని రాష్ట్ర రవాణా సంస్థ,బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. కేసముద్రం మండల కేంద్రంలో మిగతా 8లో..



## సూర్య క్యాలెండర్ ను ఆవిష్కరించిన మంత్రులు.. పొన్నం ప్రభాకర్, ధనసరి సీతక్క



మేడారం, జనవరి 24 (మేజర్ న్యూస్ సూర్య): ప్రపంచ ప్రసిద్ధిగాంచిన.. అత్యంత ప్రాచీనమైన మేడారం సమ్మక్క సారలమ్మ జాతర ప్రాంగణంలో శనివారం నేటి దినపత్రిక సూర్య క్యాలెండర్ ను మంత్రులు ఆవిష్కరించారు. రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి సీతక్కలతో పాటు మహబూబాబాద్ ఎంపీ బలరాం నాయక్, స్పెషల్ సిఎస్ వికాస్ రాజ్, ఆర్టీసీ ఎండీ నాగిరెడ్డి, జిల్లా కలెక్టర్ దివాకర్ టీఎస్, ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్ ల సమక్షంలో శనివారం క్యాలెండర్ ఆవిష్కరణ జరిగింది. రవాణా శాఖ ఉన్నతాధికారులు, పలు శాఖల అధికారుల సమక్షంలో మేడారం సమ్మక్క సారలమ్మ తల్లుల జాతర ప్రాంగణంలో మిగతా 2లో..



ప్రతి పేదవానికి మేలు జరగాలనే లక్ష్యంతో

# ప్రజా ప్రభుత్వం పని చేస్తోంది

మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

భూపాలపల్లిలో రూ.6 కోట్లతో కూడళ్ల అభివృద్ధి, షాపింగ్ కాంప్లెక్స్ పనులకు శంకుస్థాపన 4లో

## రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో పార్టీ శ్రేణులు సమన్వయంతో పని చేయాలి

తెలంగాణ రాష్ట్ర క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి



తొర్రూర్ జనవరి 24 మేజర్ న్యూస్ (సూర్య): రాబోయే ము న్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సమ న్వయంతో పనిచే యాలని తెలంగాణ రాష్ట్ర క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. శనివారం తొర్రూరు లోని కాంగ్రెస్ పార్టీ కార్యాల యంలో పాలకుర్తి నియోజకవర్గ శాసన సభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి అధ్యక్షతన నిర్వ హించిన పట్టణ ముఖ్య కార్యక ర్తల సమావేశంలో రాష్ట్ర క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి ప్రభుత్వ విప్, డోర్నకల్ మిగతా 5లో..




# ఆర్టీసీ బస్సులో ప్రయాణం.. అరగంటలోనే మేడారం తల్లుల దర్శనం

మొదటి పేజీ తరువాయి..

ఉచిత రవాణా సౌకర్యం అందిస్తున్నామని, ఆర్టీసీ బస్సులో ప్రయాణించే భక్తులకు అరగంటలోనే మేడారం సమ్మక్క సారలమ్మ తల్లుల దర్శనం జరిగే అవకాశం ఉందని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. మహాజాతర-2026 ఏర్పాట్లలో భాగంగా మేడారంలో రవాణా మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం తీసుకున్న కీలక నిర్ణయాలను ప్రకటిస్తూ, రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, మేడారాన్ని సందర్శించి తాత్కాలిక ఆర్.టి.సి. బస్టాండ్ను శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ మేడారం జాతరకు భక్తుల రద్దీ మరింత పెరిగే అవకాశం ఉన్న నేపథ్యంలో 4,000 ఆర్.టి. సి. బస్సులను ప్రణాళికబద్ధంగా నడుపుతున్నామని, అవసరాన్ని బట్టి మరిన్ని బస్సులు కూడా వెంటనే పెంచే విధంగా శాఖ సిద్ధంగా ఉందన్నారు. ఈ ఏర్పాట్ల కోసం రవాణా శాఖ తరపున వందలాది మంది అధికారులు, సిబ్బందిని ప్రత్యేకంగా నియమించి, జాతర ప్రయాణ సేవలను అధికారికంగా ప్రారంభించినట్లు తెలిపారు.జాతర ప్రయాణ సేవలు జనవరి 20 నుంచి ఫిబ్రవరి 1 వరకు నిరంతరంగా కొనసాగుతాయని స్పష్టం చేశారు. ఈ కాలవ్యవధిలో ప్రయాణికులకు రవాణా సేవలతో పాటు భద్రత, ఆరోగ్య సహాయం వంటి అంశాల్లో కూడా అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఆర్టీసీ మేనేజింగ్ డైరెక్టర్, స్పెషల్ చీఫ్ సెక్రటరీ, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు సహా ఆర్టీసీ ఉన్నతాధికారులు జాతర విజయవంతానికి పూర్తిస్థాయిలో కృషి చేస్తున్నారని పేర్కొన్నారు.భక్తులు తమ ప్రయాణాన్ని సురక్షితంగా, సౌకర్యవంతంగా పూర్తి చేసుకోవాలంటే తప్పనిసరిగా ఆర్టీసీ బస్సులనే వినియోగించాలని మంత్రి విజ్ఞప్తి చేశారు. స్వంత వాహనాలతో వస్తే



దూరంగా పార్కింగ్, ఎక్కువ నడక వంటి ఇబ్బందులు తప్పవని, ఆర్టీసీ బస్సులు గద్దెలకు సమీపంలోనే దించుతాయని తెలిపారు. ఆర్టీసీ ప్రయాణం భద్రతాపరంగా మరింత నమ్మదగినదని అన్నారు. జాతర సమయంలో చిన్న పిల్లలు తప్పిపోయే ఘటనలను నివారించేందుకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అమలు చేస్తున్న చైల్ ట్రాకింగ్ సిస్టమ్ను ప్రతి తల్లిదండ్రులు తప్పనిసరిగా వినియోగించుకోవాలని మంత్రులు కోరారు. ఈ విధానం ద్వారా తప్పిపోయిన పిల్లలను వేగంగా గుర్తించి తల్లిదండ్రులకు అప్పగించే అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ 2024లోనే గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మేడారం జాతరకు రవాణా మౌలిక వసతులు కల్పించాలనే దూరదృష్టితో ముందడుగు వేశారని గుర్తు చేశారు. ప్రతి జాతర సమయంలో తాత్కాలిక ఏర్పాట్లతో భక్తులు ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో, దీర్ఘకాలిక పరిష్కారంగా శాశ్వత ఆర్.టి.సి. బస్టాండ్ను ఏర్పాటు కు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రతి ఏడాది జాతర సందర్భంగా అధిక సంఖ్యలో ఆర్టీసీ బస్సులు ఏర్పాటు చేయడమే కాకుండా, ఈసారి మంత్రి పొన్నం ప్రభాకర్ స్వయంగా మేడారానికి వచ్చి రవాణా ఏర్పాట్లను పరిశీలించారని, ఇందుకు ఆయనకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. భక్తులు, ప్రయాణికులు ఎలాంటి అసౌకర్యాలు ఎదుర్కోకుండా రవాణా వ్యవస్థను బలోపేతం చేయడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని మంత్రి స్పష్టం చేశారు. ములుగు జిల్లాలో సంవత్సరాల తరబడి బస్ డిపో లేక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో, వెంటనే స్పందించి దాదాపు రూ.5 కోట్ల వ్యయంతో శాశ్వత బస్డిపో ను మంజూరు చేసినందుకు రోడ్డు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్కు మంత్రి సీతక్క ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. బస్ డిపో అంశంపై మంత్రి సీతక్క వివరిస్తూ, 7 కోట్ల వ్యయంతో ఏటూరునాగారంలో ఆర్టీసీ బస్ డిపోను మంజూరు చేయడం జరిగిందన్నారు. ఏటూరునాగారంలో డిపో ఏర్పాటు చేస్తే అటవీ ప్రాంతాలు, భద్రాచలం, మంగపేట, వాజేడు, వెంకటాపురం వంటి ప్రాంతాలన్నీ సమగ్రంగా కవర్ అవుతాయని స్పష్టం చేశారు. అందుకే ఏటూరునాగారమే అనుకూల ప్రాంతమని సూచించగా, ప్రభుత్వం సానుకూలంగా స్పందించిందని తెలిపారు. మంగపేట, ములుగు తదితర మండలాల్లో మినీ బస్స్టేషన్లను కూడా మంజూరు చేయడం జరిగిందని చెప్పారు. రాబోయే రోజుల్లో బీసీ సంక్షేమ శాఖ ద్వారా మరిన్ని అభివృద్ధి పనులు చేపట్టి ఈ ప్రాంతాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేయాలన్న సంకల్పంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందని మంత్రి సీతక్క పేర్కొన్నారు. మాస్టర్ ప్లాన్కు అనుగుణంగా మేడారం అభివృద్ధి, మేడారం జాతర ఏర్పాట్లలో భాగంగా చేపడుతున్న నిర్మాణాలు, షెడ్లు, క్యూ లైన్ల రూపకల్పన పూర్తిగా మాస్టర్



ప్లాన్కు అనుగుణంగా సాగుతున్నాయని మంత్రి తెలిపారు. జాతర సమయంలో భక్తులకు ఇబ్బందులు కలగకుండా తాత్కాలికంగా ఏర్పాటు చేసిన షెడ్లను ప్రస్తుతం వినియోగంలోకి తీసుకువస్తున్నామని, అయితే భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకొని వాటిని తిరిగి అమర్చుకునేలా ప్రణాళిక రూపొందించినట్లు వివరించారు. గద్దెల ప్రాంగణాన్ని విస్తృతంగా అభివృద్ధి చేసే దిశగా మాస్టర్ ప్లాన్ రూపొందించామని, జాతర అనంతరం అవసరమైతే కొన్ని షెడ్లను తొలగించి మరింత అనుకూలమైన ప్రాంతాల్లో తిరిగి ఏర్పాటు చేసే అవకాశం ఉంటుందని తెలిపారు. ఇందుకోసం షెడ్ల నిర్మాణాన్ని బోల్టు, నట్లు ఉపయోగించే విధంగా రూపొందించామని, తద్వారా భవిష్యత్తులో సులభంగా మార్పులు చేసుకునే వీలుంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మహబూబాబాద్ ఎంపీ బలరాం నాయక్ మాట్లాడుతూ ఏటూరు నాగారం ప్రాంతంలో ఆర్టీసీడిపో మంజూరు చేసినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అటవీ ప్రాంతం కావడంతో ఇక్కడి నుంచి భద్రాచలం సహా ఇతర ప్రాంతాలకు రవాణా సౌకర్యాలు పరిమితంగా ఉండేవని, ఆర్టీసీ డిపో ఏర్పాటుతో ఈ ప్రాంత ప్రజలకు, భక్తులకు శాశ్వత పరిష్కారం లభించిందన్నారు. అలాగే మేడారం ఏజెన్సీ ప్రాంతాల్లో రహదారుల అభివృద్ధికి చర్యలు తీసుకున్నందుకు మంత్రి సీతక్కకు కృతజ్ఞతలు తెలిపారు. ఆర్టీసీ సంస్థ మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించడం రాష్ట్రంలో ఒక చారిత్రాత్మక నిర్ణయమని పేర్కొంటూ, ముఖ్యంగా ఏజెన్సీ ప్రాంతాల్లో మహిళలకు, గిరిజనులకు ఉద్యోగ అవకాశాలు పెరగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఈ డి ఓ మునిషేకర్, ఎడ్ కరీంనగర్ సోలోమన్, ఈడి ఇంజనీరింగ్ వెంకన్న, వరంగల్ ఆర్ఎం శ్రీధర్, విజయ్ భాను, వరంగల్ డిప్యూటీ రిజర్వ్ మేనేజర్ భాను కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

## సూర్య క్యాలెండర్ ను ఆవిష్కరించిన మంత్రులు పొన్నం ప్రభాకర్, ధనసరి సీతక్క



మొదటి పేజీ తరువాయి..

ఈ కార్యక్రమం జరిగింది. శనివారం మేడారంలో తాత్కాలిక బస్ స్టేషన్ ప్రారంభ మహోత్సవానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, మంత్రి సీతక్క చేతుల మీదుగా జిల్లా ఉన్నతాధికారులు పలు శాఖల అధికారుల చేతుల మీదుగా క్యాలెండర్ ఆవిష్కరణ జరిగింది. ఈ కార్యక్రమంలో సూర్య ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ అంకం వినయ్ కుమార్, జిల్లా క్రైమ్ రిపోర్టర్ చుంచు రమేష్, తాడ్వాయి సూర్య రిపోర్టర్ చింతల సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ ప్రభుత్వం పేదల నడ్డి విరుస్తుంది

### గాంధీ పేరు తొలగించడం పై కాంగ్రెస్ మండిపాటు

### పేరు తొలగించడానికి వ్యతిరేకంగా ఏకగ్రీవ తీర్మానం చేసిన పలు గ్రామపంచాయతీలు

### మున్సిపల్ ఎన్నికల్లో బిజెపి పార్టీ ని ప్రజలే మట్టి కర్పిస్తారు

### ఇనగాల వెంకటరామిరెడ్డి

కమలాపూర్ జనవరి 24 మేజర్ న్యూస్ సూర్య : బీజేపీ అనాలోచిత నిర్ణయాల వలన పేద ప్రజలు ఇబ్బంది పడుతున్నారని బీజేపీ ప్రభుత్వం పథకాలను తీసివేయడం తప్ప ప్రజలకు కొత్త పథకాలు ఏం తీసుకురాలేదని కాంగ్రెస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు ఇనుగాల వెంకటరామిరెడ్డి అన్నారు. శనివారం కమలాపూర్ మండల పరిధిలోని భీంపల్లి గ్రామంలో జాతీయ,రాష్ట్రీయ కాంగ్రెస్ ఆదేశాల మేరకు మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని పునరుద్ధించాలని డిమాండ్ చేస్తూ భీంపల్లి గ్రామ సర్పంచ్ వాసాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ గ్రామాల్లో ఆర్థిక వ్యవస్థ బాగుంటేనే,దేశ ఆర్థిక వ్యవస్థ బాగుపడుతుంది అని కాంగ్రెస్ పార్టీ నమ్మి గ్రామాల్లో పేదలు ఎవరు ఆకలితో ఉండకూడదని కాంగ్రెస్ పార్టీ అగ్రనేత సోనియా గాంధీ,మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ ఈ పథకాన్ని ప్రవేశపెట్టారని అలాంటి పథకాన్ని నిర్వీర్యం చేయాలని బీజేపీ ప్రభుత్వం చూస్తుందని మండిపడ్డారు. పని స్వేచ్ఛగా గ్రామ పంచాయతీల





ఆధ్వర్యంలో చేసుకునే వెస లుబాటు అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం చెస్తే,అలాంటి సౌకర్యాన్ని బీజేపీ ప్రభు త్వం తీసివేస్తుందని అన్నారు. ఈ విషయమై బీజేపీ నాయకులను కాంగ్రెస్ కార్య కర్తలు అడుగడుగునా నిలదీయాలని అన్నారు. వచ్చే మున్సిపల్ ఎన్నిక ల్లో బిజెపి పార్టీకి ప్రజలు కర్రు కాల్చి వాత పెడతారని ధ్వజమెత్తారు. ప్రణవ్ బాబు మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం భారత రాజ్యాంగంపై గాంధీ కుటుంబం పై చేస్తున్న కుట్రలను ప్రజలు పసిగడుతున్నారని అన్నారు. జమ్మి కుంట, హుజురాబాద్ మున్సిపాలిటీ గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరవే స్తామని ధీమా వ్యక్తం చేశారు. ఈ మేరకు గాంధీపేరు తొలగించొద్దని పథకం పూర్తి స్థాయిలో కేంద్రం కొనసాగించేలా గ్రామ పంచాయతీలు ఏకగ్రీవ తీర్మా నాలు చేశారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ అబ్జర్వర్ దుద్దిల్ల శ్రీను బాబు, పిసిసి జనరల్ సెక్రటరీ ధర్మారావు, కమలాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఝాన్సీ రవీందర్, దేశరాజ్ పల్లి సర్పంచ్ మిట్టపల్లి మహేశ్వరి కుమార స్వామి ,ఉప్పల్ సర్పంచ్ రమ నాగరాజు,మర్రిపల్లి సర్పంచ్ ఇనుగాల రాజు,గోపాల్ పూర్ సర్పంచ్ కళ్యాణి-అశోక్,శంభునిపల్లి సర్పంచ్ లక్ష్మి-బా బు రావు ,కాంగ్రెస్ పార్టీ నాయకులు,గ్రామప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# మొక్కలు చెల్లించుకుని..
# తులాభారం సమర్పించుకొని

### మేడారం సమ్మక్క సారలమ్మ తల్లుల సన్నిధిలో రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

మేడారం బృందం, జనవరి 24 (మేజర్ న్యూస్ సూర్య): మేడారంలో ఏర్పాటుచేసిన తాత్కాలిక బస్ స్టేషన్ ను ప్రారంభించేందుకు శనివారం రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, మంత్రి సీతక్క, అధికారులు హెలికాప్టర్లో మేడారం చేరుకున్నారు. మొదట మేడారం సమ్మక్క సారమ్మ తల్లులను దర్శించుకుని మొక్కలు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా తన





ఎత్తు బంగారాన్ని (బెల్లం) చెల్లించారు. హెలికాప్టర్లో బీసీ సంక్షేమ శాఖ మంత్రి రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తో పాటు రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి మహబూబాబాద్ ఎంపీ బలరాం నాయక్, స్పెషల్ సిఎస్ వికాస్ రాజ్, ఆర్టీసీ ఎండీ నాగిరెడ్డి, తరలివచ్చారు. అనంతరం వీరు అమ్మవార్లకు మొక్కలు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా వీరికి జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్, జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్ పుష్పగుచ్ఛలతో స్వాగతం పలికారు. అనంతరం మంత్రులు, అధికారులు మొక్కలు చెల్లించుకొని ఆర్టీసీ తాత్కాలిక బస్ స్టేషన్ లో ప్రారంభించారు.





# బాలికలను గౌరవించడం వారి కలలను ప్రోత్సహించడం ద్వారానే సమాజ అభివృద్ధి

### ప్రతి బాలికకు నాణ్యమైన వైద్య, సమాన విద్యా అవకాశాలు కల్పించడం ప్రతి ఒక్కరి బాధ్యత

### భవిష్యత్ తరాలకు ఆరోగ్యవంతమైన సమానత్వంతో కూడిన సమాజాన్ని అందించేందుకు అజర హాస్పిటల్స్ నిరంతర కృషి

### అజర హాస్పిటల్స్ ఎండి డాక్టర్ శివ సుబ్రహ్మణ్యం

హనుమకొండ టౌన్, జనవరి 24, మేజర్ న్యూస్ సూర్య: బాలికలను గౌర వించడం, వారి కలలను అడ్డుకట్ట వేయకుండా ప్రోత్సహించడం ద్వారానే సమాజం సుస్థిరంగా అభివృద్ధి చెందుతుందని అజర హాస్పిటల్స్ ఎండి డాక్టర్ శివ సుబ్రహ్మణ్యం అన్నారు. శనివారం బాలికల దినోత్సవం సంద ర్భంగా అజర హాస్పిటల్స్ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. బాలికల హక్కుల పరి రక్షణ, లింగ వివక్ష నిర్మూలన, ఏఎన్ సి దంపతుల కౌన్సిలింగ్ అంశాల పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. బాలికలు,





బా లురు సమానమే , ప్రతి బిడ్డకు సమాన ప్రేమ, సంరక్షణ అవసరం అనే విషయాలను వివరించారు. ఈ సందర్భంగా అజర హాస్పిటల్స్ వై ద్యులు, సిబ్బంది చట్టాన్ని ఖచ్చితంగా అమలు చేస్తామని, లింగ వివక్షను నిరోధిస్తామని, పుట్టబోయే బిడ్డ ఆడ అయినా మగ అయినా ఎవరికి తెలియ చేయమని, స్కానింగ్ పరీక్షలు తల్లి బిడ్డలా ఆరోగ్యం కోసం వినియోగిస్తామని దుర్వినియోగం చేయమని , దంపతులకు లింగ వివక్షత తగదని అవగాహన కల్పిస్తామని చట్టాలు, నిబంధనలను పాటిస్తామని ఎం డి ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం అజర హాస్పిటల్స్ ఎండి డాక్టర్ శివ సుబ్రహ్మణ్యం , డాక్టర్ స్వరూపరాణి, డాక్టర్ శ్రీ లక్ష్మి, డాక్టర్ జ్యోతి, డాక్టర్ మొహమ్మద్ అయిజాజ్ లు మాట్లాడుతూ ప్రతి బాలికకు నాణ్యమైన వైద్యం, సమాన విద్యా అవకాశాలు, సురక్షిత వాతావరణం కల్పించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. భవిష్యత్ తరాలకు ఆరోగ్యవంతమైన సమా నత్వంతో కూడిన సమాజాన్ని అందించేందుకు అజర హాస్పిటల్స్ నిరంతరం కృషి చేస్తుందని ఎండి డాక్టర్ శివ సుబ్రహ్మణ్యం తెలిపారు. కార్యక్రమంలో హాస్పిటల్స్ డాక్టర్స్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# బాలికల హక్కులను పరిరక్షించాలి

### ఉజ్వలతో బాలికల అభ్యున్నతికి కృషి

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



జనగామ జిల్లా సూర్యప్రతినిధి, జనవరి 24, మేజర్ న్యూస్ సూర్య: ఆడపిల్ల ఉన్న ప్రతీ ఇల్లు ఎప్పుడు సంతోషకరం గా ఉంటుందని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా మహిళా, శిశు, దివ్యాంగులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శనివారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో ఏర్పాటు




చేసిన కార్యక్రమం లో అదనపు కలెక్టర్ బెన్ షాలోమ్,డీసీపీ రాజ మహేంద్ర నాయక్ తో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ పాల్గొని జ్యోతి ప్రజ్వలన తో కార్యక్రమాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ మాట్లాడుతూ బాలికల పట్ల వివక్షతను ప్రదర్శించకుండా వారి అభ్యున్నతికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. సమాజంలో బాలికల సంరక్షణ, హక్కులు, ఆరోగ్యం, విద్య, సామాజిక ఎదుగుదల మొదలైన అంశాలపై క్రమం తప్పకుండ వివిధ శాఖల అధికారులను సమన్వయము చేస్తూ ఉజ్వల అనే కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. ఆడపిల్ల లకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడడమే ఉజ్వల ప్రధాన లక్ష్యమన్నారు. ప్రతి ప్రభుత్వ పాఠశాలలో ఉజ్వల కమిటీలను ఏర్పాటు చేసి బాలికలకు ఎదురయ్యే సమస్యలపై అవగాహన కల్పించడంతో పాటు, బాల్య వివాహాల నివారణ, పోక్సో చట్టంపై అవగాహన కల్పించడం జరుగుతుందని వివరించారు.అలాగే బేటీ బచావో - డిజిటల్ హటావో అనే సందేశంతో బాలికలను డిజిటల్ దుర్వినియోగం నుండి రక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని, ప్రతి బాలికకు విద్య అందించినప్పుడే నిజమైన సాధికారత సాధ్యమని కలెక్టర్ పేర్కొన్నారు. సమాజం లో మహిళల కు, ఆడపిల్ల లకు గొప్ప హోదా ఉండాలన్నారు.మన జిల్లా లో అమ్మాయిలకే చదువు మీద ఎక్కువ ఆసక్తి ఉందని, ఇలాగే తల్లిదండ్రులు ప్రోత్సాహం ఇవ్వాలన్నారు. ఒక్క చదువులోనే కాక క్రీడల్లో, ఎన్సిసి, సాంస్కృతిక కార్యక్రమాలలో ఆడపిల్లలు భాగస్వామ్యం అయ్యేల తల్లిదండ్రులు, ఉపాధ్యయులు దోహద పడాలన్నారు.వారికి సరైన నైపుణ్యాలను అందిస్తే ఆకాశమే హద్దు గా వారి భవిష్యత్ సాగుతుందన్నారు.జాతీయ బాలిక దినోత్సవం - 2026 సందర్భంగా కార్యక్రమంలో భాగంగా మిస్ జనగామ - 2026 పేరుతో బాలికలకు మూడు దశలలో పోటీలను నిర్వహించారు.పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన బాలికలకు జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా బహుమతులు ప్రదానం చేశారు.కార్యక్రమం సందర్భంగా చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శన లు ఆకట్టుకున్నాయి జిల్లాలో ఉజ్వల పథకం ప్రారంభం కావడం శుభప్రదమని, ఇది బాలికల సమగ్ర అభివృద్ధికి దోహదపడుతుందని వక్తలు కొనియాడారు. కార్యక్రమం లో డి సి ఓ కోదండరాములు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అంబికా సోని, జడ్పీ అదనపు సీఈఓ,జీసీడీఓ గౌసియా బేగం ,సీడబ్ల్యూసీ చైర్మన్ ఉప్పలయ్య , సభ్యులు శ్రీలత, కవిత , డిహెచ్ఈడబ్ల్యూ సిబ్బంది, చైల్ లైన్ సిబ్బంది, బాలికలు , సంబంధిత శాఖ అధికారులు పాల్గొన్నారు.

## ప్రతి పేదవానికి మేలు జరగాలనే లక్ష్యంతో

# ప్రజా ప్రభుత్వం పని చేస్తోంది



భూపాలపల్లి, సూర్య ప్రతినిధి జనవరి 24 మేజర్ న్యూస్ సూర్య:ప్రతి పేదవానికి మేలు జరగాలనే లక్ష్యంతో ప్రజా ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని రాష్ట్ర వ్యవసాయ, చేనేత, సహకార, జౌళి, మార్కెటింగ్ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. శుక్రవారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని డా. బీఆర్ అంబేద్కర్ కూడలిలో రూ.6 కోట్లతో చేపట్టనున్న కూడళ్ల అభివృద్ధి, షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు.అనంతరం భారత్ ఫంక్షన్ హాల్లో నిర్వహించిన కార్యక్రమంలో మున్సిపల్ పరిధిలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన లబ్ధిదారులకు మంజూరు పత్రాలు, మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు, చేనేత కార్మికులకు రుణమాఫీ ఉత్తర్వులను మంత్రి అందజేశారు.ఈ సందర్భంగా జరిగిన సభలో మంత్రి మాట్లాడుతూ ఇల్లు లేని ప్రతి నిరుపేదకు సొంతింటి కలను సాకారం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. ప్రతి నియోజకవర్గానికి 3,500 ఇళ్ల చొప్పున కేటాయించామని వెల్లడించారు. గత ప్రభుత్వ పాలనలో పదేళ్ల పాటు పేదలకు ఇళ్లు ఇవ్వలేదని విమర్శించారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల్లో ప్రభుత్వం ఎక్కడా వెనుకడుగు వేయలేదన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటివరకు మహిళా స్వయం సహాయక సంఘాలకు రూ.25 వేల కోట్ల వడ్డీ లేని రుణాలు పంపిణీ చేశామని, చేనేత కార్మికులకు రుణమాఫీ చేసిన ఘనత ఈ ప్రభుత్వానిదేనని పేర్కొన్నారు. పేదలకు సన్నబియ్యం అందిస్తున్న ఏకైక రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణేనని, ఈ పథకానికి రూ.13 వేల కోట్ల వ్యయం చేస్తున్నామని తెలిపారు. రైతులకు సన్న ధాన్యానికి క్వింటాలుకు రూ.500 బోనస్ ఇస్తూ ఇప్పటివరకు రూ.3 వేల కోట్లను రైతుల ఖాతాల్లో జమ చేసినట్లు చెప్పారు. మహిళలు రుణాలను సద్వినియోగం చేసుకుని నిక్కచ్చిగా చెల్లిస్తున్నారని అభినందించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పార్లమెంట్ సభ్యురాలు శ్రీమతి డా. కడియం కావ్య మాట్లాడుతూ గోదాములకు శంకుస్థాపన చేయడం సంతోషకరమని తెలిపారు. రైతులు పండించిన ధాన్యాన్ని భద్రపరిచేందుకు ప్రభుత్వం గోదాములు మంజూరు చేసిందన్నారు. భూపాలపల్లి అభివృద్ధికి రోడ్లు, రైల్వే, ఆలయాలు, విద్యాసంస్థల అభివృద్ధి కోసం కృషి చేస్తున్నామని చెప్పారు. భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర



సత్యనారాయణ రావు మాట్లాడుతూ మున్సిపాలిటీలోని 30 వార్డుల్లో అర్హులైన ప్రతి నిరుపేదకు ఇళ్లు మంజూరు చేస్తామని తెలిపారు. చిరు వ్యాపారుల కోసం రూ.6 కోట్లతో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణానికి శంకుస్థాపన చేశామని చెప్పారు. భూపాలపల్లి బైపాస్ రోడ్డుకు రూ.500 కోట్లు, భూపాలపల్లి నుంచి గుడెప్పాడు వరకు నాలుగు లైన్ల రోడ్డుకు రూ.664 కోట్లు మంజూరయ్యాయని వెల్లడించారు. విద్యాభివృద్ధి కోసం రూ.200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ మోడల్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ భూపాలపల్లి మున్సిపాలిటీలో ఇందిరమ్మ ఇళ్లు మంజూరైన లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు. లబ్ధిదారులు వెంటనే నిర్మాణ పనులు ప్రారంభించాలని, ప్రతి సోమవారం పురోగతిని సమీక్షిస్తామని చెప్పారు. అవసరమైతే మహిళా సంఘాల ద్వారా రూ.లక్ష వరకు రుణ సదుపాయం కల్పిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ సిరి శెట్టి సంకీర్త్, రాష్ట్ర వేర్హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజబాబు, చిట్యాల మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీదేవి, ఆర్డీవో హరికృష్ణ, డీఆర్డీఓ బాలకృష్ణ, మున్సిపల్ కమిషనర్ జోనా తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ జిల్లా కలెక్టర్‌కు విశిష్ట గౌరవం

### ఎన్నికల నిర్వహణలో

### ఉత్తమ కృషికి రాష్ట్ర స్థాయి అవార్డు



వరంగల్, జనవరి 24, మేజర్ న్యూస్ సూర్య: జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించనున్న రాష్ట్ర స్థాయి వేడుకల్లో వరంగల్ జిల్లాకు మరో విశిష్ట గౌరవం దక్కింది.ఎన్నికల నిర్వహణలోవినూత్న ఓటర్ల అవగాహన కార్యక్రమాలు, శిక్షణ, సామర్థ్యాభివృద్ధి రంగంలో చేసిన ఉత్తమ కృషికి గాను వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద రాష్ట్ర స్థాయి అవార్డుకు ఎంపికయ్యారు.నేడు జనవరి 25 హైదరాబాద్లో నిర్వహించనున్న రాష్ట్ర స్థాయి కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ చేతుల మీదుగా ఈ అవార్డును కలెక్టర్ స్వీకరించనున్నారు.కలెక్టర్ దిశా నిర్దేశంలో ఎన్నికల ప్రక్రియలో కీలక పాత్ర వహించే ఎన్నికల అధికారులు, సహాయక అధికారులు, పోలింగ్ సిబ్బంది, పరిశీలకులకు ముందస్తుగా , నిరంతరంగా శిక్షణ కార్యక్రమాలు నిర్వహించారు.ఎన్నికల నిబంధనలు, విధివిధానాలపై స్పష్టమైన అవగాహన కల్పించడం, సిబ్బంది నైపుణ్యాలను మెరుగుపరచడం, పారదర్శకతతో ఎన్నికలు నిర్వహించేలా చర్యలు చేపట్టడం అవార్డుకు ప్రధాన కారణంగా నిలిచాయి.అలాగే, వినూత్న ఓటర్ల అవగాహన కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయడం ద్వారా ప్రజాస్వామ్యంపై ప్రజల్లో నమ్మకం పెంపొందించడంలో జిల్లా ఎన్నికల యంత్రాంగం విశేషంగా కృషి చేసింది.ఈ సందర్భంగా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ,జిల్లా యంత్రాంగం, ఎన్నికల అధికారులు, సిబ్బంది అందరి సమష్టి కృషి వల్లే ఈ అవార్డు సాధ్యమైంది అని తెలిపారు.ఎన్నికల నిర్వహణలో భాగస్వాములైన ప్రతి ఒక్క అధికారికి కలెక్టర్ అభినందనలు తెలిపారు. ఈ అవార్డు వరంగల్ జిల్లా ఎన్నికల యంత్రాంగం ప్రజాస్వామ్య విలువలకు కట్టుబడి, సుశిక్షిత సిబ్బందితో నిష్పక్షపాతంగా ఎన్నికలు నిర్వహించగల సామర్థ్యాన్ని ప్రతిబింబిస్తోందని అధికారులు తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు.

# భక్తుల సేవలో రాధా టిఎంటి స్టీల్

మేడారం బృందం/ములుగు జనవరి 24:(మేజర్ న్యూస్ సూర్య): ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారం సమ్మక్క - సారలమ్మ మహా జాతర సందర్భంగా భక్తుల సౌకర్యార్థం రాధా టిఎంటి స్టీల్ సంస్థ గత మూడు జాతరల నుండి నిరంతరంగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు కంపెనీ ఎండీ సుమన్ సరాఫ్,డైరెక్టర్ అక్షత్ సరాఫ్ తెలిపారు.ఈ క్రమంలో శనివారం మేడారంలో ఏర్పాటు చేసిన ఉచిత మినరల్ వాటర్ పంపిణీ కేంద్రాలను వారు ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి మేడారం గ్రామ పంచాయతీ







కార్యాలయ సమీపంలో ఏర్పాటుచేసిన మినరల్ వాటర్ పంపిణీ కేంద్రాన్ని తెలంగాణ రాష్ట్ర స్త్రీశిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ(సీతక్క) ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా సుమన్ సరాఫ్ మాట్లాడుతూ..ఆసియా ఖండం నలుమూలల నుండి లక్షలాది మంది భక్తులు హాజరయ్యే మేడారం సమ్మక్క - సారలమ్మ మహా జాతరలో భక్తుల దాహార్తిని తీర్చాలనే లక్ష్యంతో ఉచిత మినరల్ వాటర్ కేంద్రాలను ఏర్పాటుచేసినట్లు తెలిపారు. ఈ కేంద్రాల ద్వారా జనవరి 24 నుండి ఫిబ్రవరి




1 వరకు భక్తులకు ఉచితంగా మినరల్ వాటర్ పంపిణీ చేస్తామని అన్నారు.అలాగే మేడారం ప్రాంతంతో పాటు జాతరకు వచ్చే ప్రధాన మార్గాలు,కీలక ప్రదేశాల్లో భక్తులకు అవగాహన కల్పించే బోర్డులను సైతం ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు.తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక వ్యాపారం నిర్వహిస్తున్న సంస్థగా,సమాజ సేవలో భాగస్వామ్యం కావడం తమ బాధ్యతగా భావిస్తున్నామని అన్నారు.భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలకు తాము ఎల్లవేళలా అండగా ఉంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా డిపిఓ కొండా వెంకయ్య పలువురు ప్రజాప్రతినిధులు, కంపెనీ ప్రతినిధులైన కంపెనీ జీఎం వీరేష్కుమార్,ఏజీఎం నరేష్ గౌడ్,వరంగల్ ఉమ్మడి జిల్లా ఇన్చార్జి వెంకటేశ్, కంపెనీ డీలర్ గంగిశెట్టి శ్రీని వాస్,లయన్ నాగరాజు, లయన్ చుంచు రమేష్, లయన్ సానికొమ్ము రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో పార్టీ శ్రేణులు సమన్వయంతో పని చేయాలి

## తెలంగాణ రాష్ట్ర క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి

మొదటి పేజీ తరువాయి..

ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్, టిపిసిసి ఉపాధ్యక్షురాలు హనుమాండ్ల ఝాన్సీ రాజేం దర్ రెడ్డి, డిసిసి అధ్యక్షురాలు భూక్య ఉమా మురళి నాయక్ లతో కలిసి మాట్లాడుతూ పాలకుర్తి నియోజకవర్గం లో గత బిఆర్ఎస్ ప్రభుత్వ పదేళ్ల అహంకారాన్ని పది రోజుల్లో దించిన ఘనత పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని, ఝాన్సీ రెడ్డికి దక్కిందన్నారు. ప్రజా ప్రభుత్వానికి మరింత బలం పెర గాలంటే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించుకోవాల న్నా రు. కుటుంబంలో చిన్న చిన్న సమస్యలు ఉన్నట్లే. కాంగ్రెస్ పార్టీలో కూడా ఉంటాయని, వాటిని సరిదిద్దుకొని ముందుకు వెళ్లాలన్నారు. నేను సర్పంచ్ నుంచి రాష్ట్ర మంత్రి వరకు ఎదిగామని, మీరు కూడా ఈ స్థాయి నుంచి ఏ స్థాయి కైనా వెళ్ళవచ్చు అన్నారు. మిగులు బడ్జెట్ తో ఉన్న తెలంగాణ రాష్ట్రాన్ని బీఆర్ఎస్ హయాంలో అప్పుల రాష్ట్రంగా మార్చా లన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి నేటి వరకు నెలనెలకు అప్పులు కట్టడమే సరిపోతుందన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిఇప్పుడిప్పుడే ఆర్థిక వ్యవస్థను గాడిన పెడుతున్నారని, ఒకవైపు అప్పులకు వడ్డీ చెల్లించుకుంటూనే సంక్షేమ పథకాలు కూడా అమలు చేస్తున్న ఘనత మన కాంగ్రెస్ ప్రభుత్వాందే అన్నారు. గతంలో బీఆర్ ఎస్ ప్రభుత్వ హయాంలో ముఖ్యమంత్రిని కలవాలంటే మంత్రులకు కూడా అపాయిం ట్మెంట్ దొరకకపోయేదని, ఇప్పుడు సామాన్యులకు కూడా సీఎంఅప్పాయిం ట్మెంట్ దొరుకుతుందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీకి ప్రభుత్వం త్వరలోనే శ్రీకారం చుట్ట పోతుంది అన్నారు.మున్సిపల్ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకొని, మున్సిపల్ పీఠాలను కైవసం చేసుకో వాలన్నారు. అనంతరం పాలకుర్తి నియోజకవర్గంలో మినీ స్టేడియం మంజూ రు చేయాలని మంత్రి వాకిటి శ్రీహరిని ఎమ్మెల్యే యశస్విని రెడ్డి వినతిపత్రం అందించారు. దీంతో మంత్రి స్పందించి మినీ స్టేడియం మంజూరు చేస్తానని సానుకూలంగా స్పందించారు. తన వినతికి స్పందించినందుకు ఎమ్మెల్యే మంత్రికి ధన్యవాదాలు తెలిపారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ముఖ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.








# రైతుల ఆదాయం పెంచడమే ప్రభుత్వ లక్ష్యం

### మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

### 50 శాతం రాయితీపై రూ.66 లక్షల విలువైన వ్యవసాయ యంత్రాల పంపిణీ

భూపాలపల్లి, సూర్య ప్రతినిధి జనవరి 24 మేజర్ న్యూస్:రైతుల ఆదాయం పెంచడమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర వ్యవసాయ, చేనేత, సహకార, జౌళి, మార్కెటింగ్ శాఖల మంత్రితుమ్మల నాగేశ్వరరావు అన్నారు. శనివారం భూపాలపల్లి నియోజకవర్గ పరిధిలోని రైతులకు వ్యవసాయ యాంత్రీకరణ పథకం-2025-26 కింద 50 శాతం రాయితీపై వ్యవసాయ యంత్ర పరికరాలను మంత్రి పంపిణీ చేశారు. జిల్లా కేంద్రంలోని భారత్ ఫంక్షన్ హాలులో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి మంత్రి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, జిల్లా వ్యవసాయ అధికారి జె. బాపు రావు, ఉద్యాన అధికారి సునీల్తో కలిసి లబ్ధిదారులైన రైతులకు రూ.66 లక్షల విలువ గల వ్యవసాయ యంత్ర పరికరాలను మంత్రి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వ్యవసాయ రంగంలో యాంత్రీకరణ ద్వారా రైతులపై శ్రమ భారం తగ్గడంతో పాటు సాగు ఖర్చులు తగ్గి దిగుబడులు పెరుగుతాయని తెలిపారు. రైతుల ఆదాయం పెంచడమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, అందుకే రాయితీలతో ఆధునిక వ్యవసాయ యంత్రాలను రైతులకు అందుబాటులోకి తీసుకువస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి డివిజన్ ఏడీఏ ఎన్. రమేష్, మహాదేవపూర్ డివిజన్ ఏడీఏ శ్రీపాల్, జిల్లాలోని అన్ని మండలాల వ్యవసాయ అధికారులు, విస్తరణ అధికారులు, రైతులు, యంత్ర పరికరాల సరఫరాదారులు తదితరులు పాల్గొన్నారు.






## ఆడపిల్లలు ఆత్మవిశ్వాసంతో ఆకాశమే హద్దుగా ఎదగాలి

### ఏ రంగంలోనైనా ముందుండేది ఆడపిల్లలే!

### ప్రతి రంగంలోనూ ఆడపిల్లల ప్రతిభే వెలుగు

### విద్యార్థులను ఉపాధ్యాయులు స్వంత బిడ్డలుగా చూసుకోవాలి

### మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, కలెక్టర్ స్నేహ శబరీష్



వేలేరు, జనవరి 24, మేజర్ న్యూస్ సూర్య: హన్మకొండ జిల్లా వేలేరు మండలం గొల్లకిష్టంపల్లి కస్తూరిభా గాంధీ పాఠశా ల లో మాజీ ఉప ముఖ్య మంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహ రి, హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ తో కలిసి మౌలిక వసతుల కల్పనకు కోటి 28 లక్షలతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారం భిం చగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. అనంతరం ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ విద్యార్థినిలకు జాతీయ బాలికా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఆడపిల్లలు మగ పిల్లల కంటే ఏమాత్రం తక్కువ కాదని, ఏ రంగంలో చుసిన అగ్ర భాగం ఆడపిల్లలదే ఉందని తెలిపారు. ఆడపిల్లల విద్యను ప్రోత్సహిస్తూ నాణ్యమైన విద్యను అందిస్తే అద్భుతాలు సృష్టిస్తారు అనడానికి ఉదాహరణ మన కలెక్టర్ స్నేహ శబరీష్ గారేనని అన్నారు. అతిచిన్న వయసులో ఐఏఎస్ సాధించి మన జిల్లా కలెక్టర్ గా పని చేస్తున్నారని తెలిపారు. ఆడపిల్లలు ఆత్మవిశ్వాసంతో ఉండాలని, ఆకాశమే హద్దుగా ఎదగాలని సూచించారు. బాలికలకు భద్రతతో కూడిన నాణ్యమైన విద్యను అందించాలనే లక్ష్యంతో దేశంలోనే అత్యధిక గురుకుల పాఠశాలలను తెలంగాణ రాష్ట్రంలో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో, తెలంగాణ రాష్ట్రంలో నేను విద్యా శాఖ మంత్రిగా అత్యధిక గురుకుల పాఠశాలలను ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. ప్రస్తుతం రాష్ట్రంలో దాదాపు 1700 గురుకుల పాఠశాలలు ఉన్నాయని అందులో సుమారు 10 లక్షల విద్యార్థులు చదువుతున్నారని తెలిపారు. 10 లక్షల మంది విద్యార్థులలో 6లక్షల మంది బాలికలే ఉన్నారని పేర్కొన్నారు. బాల్య వివాహలను అరికట్టాలనే ఉద్దేశ్యంతోనే కస్తూరిభా గాంధీ, గురుకుల పాఠశాలలను 10వ తరగతి నుండి ఇంటర్ వరకు అప్ గ్రేడ్ చేయడం జరిగిందని అన్నారు. ఒక్క గొల్లకిష్టంపల్లి కస్తూరిభా గాంధీ పాఠశాలలోనే ఈ రెండు ఏళ్లలోనే 3కోట్ల 25లక్షలతో అకాడమీక్ బ్లాక్ నిర్మాణం, కోటి 60లక్షలతో అదనపు గదుల నిర్మాణం చేసుకున్నామని ఇప్పుడు మరో కోటి 28లక్షలతో మౌలిక వసతుల కల్పనకు మంజూరు చేసినట్లు మొత్తం సుమారు 6కోట్ల అభివృద్ధి నిధులు మంజూరు చేసినట్లు వెల్లడించారు. నిర్మాణంలో ఉన్న అకాడమీక్ బ్లాక్ నిర్మాణం జూన్ నాటికీ పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశిం చారు. పాఠశాలలో గ్రౌండ్ ల్యాండ్ లేవలింగ్, క్రీడా ప్రాంగణాల నిర్మాణం, గ్రీనరి ఏర్పాటు చేయాలని సూచించారు. బాలికలు ఎలాంటి పరిమితులు పెట్టుకోవద్దని, ఏది సాధించాలనుకుంటున్నారో దాన్ని సాధించేవరకు శ్రమించాలని సూచించారు. పాఠశాలకు కావలసిన వసతులను కల్పించేం దుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఈ సందర్భంగా బాలికలకు జాతీయ బాలిక దినోత్సవ శుభాకాంక్షలను కలెక్టర్ తెలిపారు. ముందుగా పాఠశాలలో ఏర్పాటుచేసిన సైన్స్, తదితర ఎగ్జిబిట్లను ఎమ్మెల్యే కలెక్టర్ పరిశీలించారు. అదేవిధంగా వివిధ పోటీలో మెడల్స్ సాధించిన విద్యార్థినులను ఎమ్మెల్యే, కలెక్టర్లు అభినందించారు. కార్యక్రమంలో డీఈవో గిరి రాజ్ గౌడ్ , పాఠశాల స్పెషల్ ఆఫీసర్ సృజన, తహసీల్దార్ కొమి , ఎంపిడివో లక్ష్మీ ప్రసన్న , స్థానిక సర్పంచ్ శ్రీనివాస్, ఇతర సర్పంచులు, పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# తక్కువ ఖర్చుతో అధిక ఆదాయం వచ్చే

# పంటలు సాగు చేయాలి

### పామాయిల్ సాగుపై రైతులు దృష్టి సారించాలి

### పంట మార్పిడితో అధిక లాభాలు

### మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

### మొగుళ్ళపల్లిలో రూ.13.50 కోట్లతో 10 వేల మెట్రిక్ టన్నుల మార్కెట్ గోదాం నిర్మాణానికి శంకుస్థాపన



భూపాలపల్లి, సూర్య ప్రతినిధి జనవరి 24 మేజర్ న్యూస్ :రైతులు తక్కువ ఖర్చుతో అధిక ఆదాయం వచ్చే పంటలను సాగు చేయాలని రాష్ట్ర వ్యవసాయ, చేనేత, సహకార, జౌళి, మార్కెటింగ్ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. శుక్రవారం మొగుళ్లపల్లి మండలం పాత విస్సిపేట గ్రామంలో రూ.13 కోట్ల 50 లక్షల వ్యయంతో నిర్మించనున్న 10 వేల మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల మార్కెట్ గోదాం నిర్మాణానికి మంత్రి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో సుమారు 20 లక్షల ఎకరాలు పామాయిల్ సాగుకు అనుకూలమైన భూములు ఉన్నాయని తెలిపారు. జిల్లాలో ఆశించిన స్థాయిలో పామాయిల్ సాగు జరగడం లేదని పేర్కొంటూ, రైతులను ప్రోత్సహించి పామాయిల్ సాగు విస్తరణకు అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పామాయిల్ పంటకు నిక్కచ్చిగా మద్దతు ధర లభిస్తుందని, ఇప్పటికే టన్నుకు రూ.20 వేల చొప్పున ప్రభుత్వం కొనుగోలు చేస్తోందని తెలిపారు. ఆయిల్ ఫామ్ సాగులో అంతర పంటలు చేపట్టి రైతులు అదనపు ఆదాయం పొందవచ్చని సూచించారు. పామాయిల్ సాగుకు ఎకరానికి సంవత్సరానికి రూ.51 వేల సబ్సిడీ ఇస్తున్నట్లు వెల్లడించారు.ప్రైవేట్ కంపెనీలు నిర్దేశిత లక్ష్యాల మేరకు పనిచేయాలని, లక్ష్యాలు నెరవేర్చకపోతే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ రైతాంగానికి లక్షల కోట్ల రూపాయలు ఖర్చు చేసిందని, రూ.21 వేల కోట్ల రుణమాఫీ చేపట్టినట్లు తెలిపారు. సన్నరకం ధాన్యానికి రూ.3 వేల కోట్ల బోనస్ చెల్లించామని, రూ.16 వేల కోట్ల వ్యయంతో ఉచిత విద్యుత్ అందిస్తున్నామని పేర్కొన్నారు. మార్కెట్ గోదాం నిర్మాణాన్ని వేగవంతంగా పూర్తి చేసి రైతులకు అందుబాటులోకి తేవాలని అధికారులను ఆదేశించారు.అనంతరం గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో మహిళా స్వయం సహాయక సంఘాలకు స్త్రీనిధి, బ్యాంక్ లింకేజీ, వడ్డీ లేని రుణాల చెక్కులను మంత్రి పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న పార్లమెంట్ సభ్యురాలు శ్రీమతి డా. కడియం కావ్య మాట్లాడుతూ మార్కెట్ గోదాం నిర్మాణం రైతులకు ఎంతో ఉపయోగకరమని తెలిపారు. తన ఎంపీ నిధుల ద్వారా భూపాలపల్లి నియోజకవర్గంలో రైల్వే లైన్, విద్యాసంస్థలు తదితర అభివృద్ధి పనుల కోసం కేంద్ర ప్రభుత్వంతో సమన్వయం చేస్తూ కృషి చేస్తానని చెప్పారు.భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ రైతులు కష్టపడి పండించిన పంటలకు సరైన ధరలు లభించకపోవడంతో పాటు నిల్వ సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్నారని



తెలిపారు. ఈ పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం 10 వేల మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల గోదాం నిర్మాణానికి చర్యలు తీసుకుందని అన్నారు. మెయిన్ రోడ్ నుంచి గోదాం వరకు రూ.2 కోట్ల 50 లక్షల వ్యయంతో రహదారి పనులు చేపట్టనున్నట్లు వెల్లడించారు. జిల్లా కేంద్రంలో మోడల్ మార్కెట్, మిర్చి పరిశోధన కేంద్రం, అదనపు సహకార సంఘాల ఏర్పాటు కోసం చర్యలు తీసుకుంటామని తెలిపారు. చిట్యాల, జడల్పేటలో అదనపు గోదాములు, బుద్ధారం ప్రాంతంలో మరో 10 వేల మెట్రిక్ టన్నుల గోదాం నిర్మాణం చేపట్టనున్నట్లు చెప్పారు. ఎరువులు, విత్తనాల సరఫరాలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నామని స్పష్టం చేశారు.జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ మార్కెట్ గోదాం నిర్మాణంతో ఈ ప్రాంత రైతులకు పంట నిల్వ, విక్రయ సౌకర్యాలు



మెరుగవుతాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర వేర్హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) అశోక్ కుమార్, డీఎంఓ ప్రవీణ్ రెడ్డి, డీఆర్డీఓ బాలకృష్ణ, డీఏఓ బాబురావు, ఉద్యానవన అధికారి సునీల్, ఎంఆర్ఓ సునీత, మార్కెట్ కమిటీ చైర్మన్ గుమ్మడి శ్రీదేవి, సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.







## విశేష ఆదరణ పొందుతున్న

## సూర్య నేటి దిన పత్రిక

### కుడా చైర్మన్, హనుమకొండ డిసిసి అధ్యక్షులు ఇనగాల వెంకట్రాంరెడ్డి

### సూర్య నేటి దిన పత్రిక క్యాలెండర్ ను ఆవిష్కరించిన ఇనగాల



హనుమకొండ టౌన్, జనవరి 24, మేజర్ న్యూస్: ప్రజలకు నిరంతరం నిజమైన . నిష్పక్షపాత వార్తలను అందిస్తూ విశేష ఆదరణ సూర్య నేటి దిన పత్రిక పొందుతుందని కుడా చైర్మన్, హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఇనగాల వెంకట్రాంరెడ్డి అన్నారు. శనివారం ఆయన సూర్య నేటి దిన పత్రిక 2026 క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఇనగాల మాట్లాడుతూ ప్రజా సమస్యలను ధైర్యంగా వెలుగులోకి తీసుకు వస్తూ సమాజహితానికి అంకితంగా సూర్య దిన పత్రిక పని చేస్తుందని ప్రశంసించారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో మీడియా కు కీలక పాత్ర ఉందని , ఆ బాధ్యతను సూర్య నేటి దిన పత్రిక సమర్ధవంతంగా నిర్వర్తిస్తుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో సూర్య బ్యూరో చీఫ్ బి. పురుషోత్తం, హనుమకొండ రిపోర్టర్ వేణురావు తదితరులు పాల్గొన్నారు.

## సూర్య క్యాలెండర్ ను ఆవిష్కరించిన

## జిల్లా పౌర సంబంధాల శాఖ అధికారి రఫీ



మేడారం, జనవరి 24 (మేజర్ న్యూస్ సూర్య) : ములుగు జిల్లా మేడారం సమ్మక్క సారలమ్మ జాతర ప్రాంగణంలో శనివారం నేటి దినపత్రిక సూర్య క్యాలెండర్ ను జిల్లా పౌర సంబంధాల శాఖ అధికారి మహమ్మద్ రఫిక్ ఆవిష్కరించారు. మేడారం జాతర ఆర్టీసీ ప్రాంగణంలో ఈ ఆవిష్కరణ జరిగింది. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా సూర్య స్టాఫ్ రిపోర్టర్ అంకం వినయ్ కుమార్, తాడువాయి రిపోర్టర్ చింతల సంపత్, ములుగు పౌర సంబంధాల శాఖ సిబ్బంది మేడిపల్లి వేణు, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధి దేవేందర్, ప్రింట్ మీడియా సాక్షి ప్రతినిధి, గోవిందరావుపేట మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు బత్తిని వెంకట్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

### ప్రజా సమస్యలు వెలికి తీయడంలో

## సూర్య పత్రిక ప్రత్యేకం

### తహసిల్దార్ నాగరాజు



కాటారం, జనవరి 24, మేజర్ సూర్య న్యూస్: నాడైనా నేడైనా ప్రజా సమస్యలను వెలికి తీయడంలో సూర్య పత్రిక ప్రత్యేకమని తహసిల్దార్ నాగరాజు అన్నారు. మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో సూర్య దినపత్రిక 2026 క్యాలెండర్ సూర్య రిపోర్టర్ గోనె సుధాకర్ రెడ్డి తో కలిసి వారు శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సూర్య దినపత్రిక ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చి సమస్యల పరిష్కారానికి కృషిచేసి ప్రజల మన్నలను పొందడంలో ముందు వరుసలో ఉందని అన్నారు. పత్రికలు ప్రజాస్వామ్యం వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తాయని, ప్రజలకు, ప్రభుత్వాలకు మధ్య వారధిగా పత్రికలు వ్యవహరిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో సూర్య రిపోర్టర్ లు గోనే సుధాకర్ రెడ్డి, ఇంతియాజ్, ఆంధ్రప్రభ ఆర్ సి ఇంచార్జ్ అరిగెల

# మేడారం జాతరలో తాగునీటి సరఫరాకు 5500 నల్లాల ఏర్పాటు

### పారిశుధ్య కార్యక్రమాలకు ప్రాధాన్యత

### 5700 టాయిలెట్లు నిర్మాణం, 5000 శానిటేషన్ సిబ్బంది

మేడారం బృందం జనవరి 24 మేజర్ న్యూస్ సూర్య: ఆసియా ఖండంలోని అతి పెద్ద గిరిజన జాతరగా పేరుగాంచిన మేడారం సమ్మక్క జాతరకు హాజరయ్యే కోట్లాది మంది భక్తులకు సురక్షిత తాగునీటి సౌకర్యం కల్పించడంతో పాటు మేడారం జాతర ప్రాంతం మొత్తంలో పారిశుధ్య కార్యక్రమాల నిర్వహణకు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత నిస్తోంది. ప్రధానంగా ఈ జాతరకు హాజరయ్యే భక్తులకు తాగునీటి సౌకర్యం, అన్ని టాయిలెట్ బ్లాక్స్ వద్ద నిరంతర నీటి సదుపాయం, అన్ని ప్రభుత్వ శాఖల వద్ద తాగునీటి



సౌకర్యం, పెద్ద సంఖ్యలో టాయిలెట్ బ్లాకుల నిర్మాణం చేపట్టారు.

**గ్రామీణ నీటి సరఫరా విభాగం– మిషన్ భగీరథ . ఈఈ సునీత.**

గ్రామీణ నీటి సరఫరా విభాగం మిషన్ భగీరథ ఆధ్వర్యంలో దాదాపు 5500 తాత్కాలిక నల్లాలు ఏర్పాటు చేశారు. వీటిలో, 517 బ్యాటరీ ఆఫ్ టాప్స్, 47 సిస్టెర్న్స్, 312 సిస్టర్న్ టాప్స్ , 10 చలివేంద్రాలున్నాయి. 2024 జాతరలో 5222 నల్లాలు మాత్రమే ఏర్పాటు చేయగా ఈసారి జాతరకు 5500 నల్లాలు ఏర్పాటుచేయడం జరిగింది. ఈజాతరకు గాను రూ. 13.70 కోట్ల వ్యయంతో గ్రామీణ నీటి సరఫరా విభాగం– మిషన్ భగీరథ శాఖ ద్వారా 57 పనులను చేపట్టడం జరిగింది. గతంలో ఉన్న సదుపాయాలకు అదనంగా, ఒక అధికుల సామర్థ్యం కలిగిన బోర్ వెల్, రెండు బోరెవెల్–పంప్స్, ఐదు కొత్త సిస్టర్స్, ఒక కొత్త ఓ.ఎచ్.ఎస్.ఆర్, 26 టాయిలెట్ బ్లాక్స్, ఒక క్యూ–లైన్ నిర్మాణం, మరో 9 ఇతర పనులను చేపట్టి పూర్తి చేశారు. మేడారం ప్రధాన ఆలయం పరిసరాలు, జాతీయ రహదారి, పార్కింగ్ ప్రాంతాలు, వివిధ గ్రామాల నుండి



వచ్చే దారులు, చెరువుల సమీపంలో ఈ తాగునీటి సౌకర్యంతోపాటు టాయిలెట్ లను ఏర్పాటు చేసారు.

**5700 టాయిలెట్ల ఏర్పాటు.**

మేడారానికి వచ్చే లక్షలాది భక్తుల సౌకర్యార్థం మేడారం తోపాటు చుట్టూ పక్కల ప్రాంతాల్లో దాదాపు 5700 టాయిలెట్లను తాత్కాలికంగా నిర్మించారు. మొత్తం 285 టాయిలెట్ బ్లాకులుగా ఏర్పాటు చేసి వీటిని పరిశుభ్ర4రంగా నిర్వహించేందుకు 255 సిబ్బందిని ప్రత్యేకంగా నియమించారు. మేడారంలో పారిశుధ్య కార్యక్రమాల నిర్వహణకు 5000 శానిటేషన్ సిబ్బంది.100 ట్రాక్టర్స్. 20 జెసిబి లు. జిల్లా పంచాయతీ అధికారి వెంకయ్య. ఈనెల 28 నుండి 31 తేదీ వరకు జరిగే మేడారం జాతరకు దాదాపు కోటిన్నర మంది భక్తులు హాజరవుతారని అంచనా వేస్తున్నారు. ఇంతటి భక్త జన సమూహానికి ఏవిధమైన ఇబ్బందులు కలుగ కుండా ఉండేందుకు ప్రభుత్వం గతంలో ఎన్నడూ లేని విధంగా ఈసారి అధిక సంఖ్యలో 5000 మంది పారిశుధ్య సిబ్బందిని ప్రత్యేకంగా నియమించింది. రోజుకు మూడు షిఫ్టులుగా





పనిచేసి ఈ పారిశుధ్య సిబ్బంది, జాతర మొత్తం ప్రాంతాల్లో ఎప్పటికప్పుడు



వ్యర్థాలు, చెత్తను ఏరివేస్తారు. పంచాయితీ రాజ్ శాఖ ఆధ్వర్యంలో చేపడుతున్న ఈ పారిశుధ్య కార్యక్రమాల నిర్వహణకు,జాతర మొత్తాన్ని 25 సెక్టారులుగా విభజించి 526 పర్యవేక్షక అధికారులను నియమించారు. సేకరించిన వ్యర్థాలు,చెత్తను ఎప్పటికప్పుడు తొలగించడానికి, 100 టాక్టర్లను ఏర్పాటు చేశారు. అదేవిధంగా, దుమ్ము, ధూళి లేవకుండా రహదారులపై నీటిని స్ప్రే చేయడానికి 150 వాటర్ ట్యాంకర్లను కూడా ఉపయోగిస్తున్నారు. వీటితోపాటు పారిశుధ్య కార్యక్రమాల నిర్వహణలో, వరంగల్ నగర పాలక సంస్థ, ఇతర మున్సిపాలిటీలనుండి 40 స్వచ్ఛ ఆటోలను, 16 డోజర్లు, 13 మొబైల్ టాయిలెట్స్, 18 స్వీపెంగ్ యంత్రాలు,జె.సి.బి లను కూడా ప్రత్యేకంగా ఉపయోగిస్తున్నారు.

---

## మేడారం జాతరలో రూ. 50 కోట్ల నిధులతో

# స్నాన ఘట్టాలు, 348 బిఒటిల ఏర్పాటు

మేడారం బృందం జనవరి 24 మేజర్ న్యూస్ సూర్య : మేడారం మహా జాతర ప్రారంభానికి మరో మూడు రోజులు మాత్రమే ఉండడంతో జాతరకు హాజరయ్యే దాదాపు కోటిన్నర మంది భక్తులకు ఏవిధమైన ఇబ్బందులు కలుగ కుండా రాష్ట్ర ప్రభుత్వం విస్తృత ఏర్పాట్లను చేసింది.ఈనెల 28 ప్రారంభమయ్యే జాతరకు హాజరయ్యే భక్తులు జంపన్న వాగులో పుణ్య స్నానాలు ఆచరించేందుకు నీటిపారుదల శాఖ గత జాతరలకన్నా అదనపు ఏర్పాట్లను చేసింది.ప్రధానంగా రెడ్డిగూడెం నుండి జంపన్న వాగు మీదుగా చిలకలగుట్ట వరకు నీటి మట్టాన్ని కొనసాగించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టింది. జంపన్న వాగులో ఉన్న 29 ఇంఫిలిట్రేషన్ వెల్స్ ల పూడికను చేపట్టింది. స్నాన ఘట్టాలపై ఉన్న బ్యాటరీ ఆఫ్ ట్యాప్స్ (బిఒటి ) లను పునరుద్ధరించడంతోపాటు బ్యాటరీ ఆఫ్ ట్యాప్ లకు నిరంతర నీటిని అందించేందుకు ఇంఫిల్టరేషన్ వెల్స్ లో సుబ్మెర్సిబుల్ పంపులను ఏరాటు చేసి పైప్ లైన్లను నీటిపారుదల శాఖ చేపట్టింది. నీటిపారుదల శాఖ ద్వారా దాదాపు రూ. 50 కోట్ల నిధులతో భక్తులకు ఏర్పాట్లు చేశారు. జంపన్న వాగు పొడుగునా 348 బ్యాటరీ ఆఫ్ ట్యాప్ లను, 119 డ్రస్ చెంగింగ్ రూమ్ లను, జంపన్న వాగులో నీటి మట్టాన్ని ఒకే తీరుగా ఉంచేందుకు 9 క్రాస్ బండ్ లను నిర్మించారు. వీటితోపాటు, జంపన్న ఘాట్ లపై ఉన్న మెట్ల మరమత్తులు, జంపన్న వాగులో జలాలు కలుషితం కాకుండా నిరంతరం



### అటవీ సంరక్షణకు ప్రత్యేక చర్యలు
### నిరంతర విద్యుత్ సరఫరాకు 196 ట్రాన్స్‌ఫార్మర్లు, 67 కి.మీ ఎలక్ట్రిక్ లైను

క్లోరినేషన్ చేపడుతున్నారు.

**నీటిపారుదల శాఖ డి ఈ సదయ్య**

**అటవీ సంరక్షణకు ప్రత్యేక చర్యలు**

తాడ్వాయి మండలంలో దట్టమైన అడవిలో జరిగే ఈ మేడారం జాతర సందర్భంగా అటవీ సంరక్షణ తోపాటుగా పర్యావరణ పరిరక్షణకు రాష్ట్ర అటవీ శాఖ ప్రత్యేక చర్యలు చేపట్టింది. ప్రధానంగా, అటవీ సంపద ధ్వంసం కాకుండా ఉండేందుకు, అటవీ ప్రాంతాల్లో అగ్ని ప్రమాణాల నివారణ, దట్టమైన అడవుల గుండా వాహనాల రాకపోకల వేగాన్ని నియంత్రించడం లాంటి పనులను అటవీ శాఖ చేపట్టింది. వీటితోపాటు, ఖాళీగా ఉన్న అటవీ భూములలో పార్కింగ్ సదుపాయాన్ని కూడా కల్పించింది.

నిరంతర విధ్యుత్ సరఫరాకు 196 ట్రాన్సఫార్మర్లు, 67 కి.మీ ఎలక్ట్రిక్ లైను

మేడారం జాతరలో అంత్యంత కీలకమైన విధ్యుత్ శాఖ, 24 గంటలూ ఏ ఒక్క నిమిషం కూడా విధ్యుత్ సరఫరాలో అంతరాయం కలగకుండా ప్రత్యేక చర్యలు చేపట్టింది. ఇందుకు గాను 911 ఎలక్ట్రిక్ స్తంబాలు, 196 ట్రాన్సఫార్మర్లు ఏర్పాటు చేసి వీటి నిర్వహణకు 350 అదనపు సిబ్బందిని నియమించింది. వీటితోపాటు, 43 పార్కింగ్ ప్రాంతాలలో కూడా విధ్యుత్ సౌకర్యం కల్పించింది. ఇప్పటికే, జాతర ప్రాంతంలో ఉన్న 11 కేవీ, 33 కేవీ సబ్ స్టేషన్ లను సిద్ధం చేసింది. భక్తుల రక్షణ చర్యల్లో భాగంగా, 11 కేవీ,



33 కేవీ లైన్లు క్రాస్ అయ్యే జంపన్న వాగు వద్ద ఆరు గస్తీ టవర్లను ఏర్పాటుచేశారు. 50 ప్రాంతాల్లో ప్రత్యేకంగా ఎమర్జెన్సీ బృందాలను నియమించారు. తాడ్వాయి, పస్రా మార్గంలో పెట్రోలింగ్ టీమ్ లను కూడా నియమించారు.







## వనదేవతలను దర్శించుకున్న సిపి దంపతులు

మేడారం బృందం 24 జనవరి మేజర్ న్యూస్ సూర్య: వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ కుటుంబ సభ్యులతో శనివారం మేడారం సమ్మక్క సారలమ్మ అమ్మవార్లను దర్శించుకొని మొక్కులను చెల్లించుక్కున్నారు. ముందుగా ఆయనకు ఆలయ పూజారులు డోలు సన్నాయి వాయిద్యాలతో ఘనంగా స్వాగతం పలికారు.అనంతరం ఆలయ పూజారులు సీపీ దంపతులకు సత్కరించి అమ్మవార్ల పసుపు, కుంకుమలు, ప్రసాదాన్ని అందజేశారు.ఈ సందర్బంగా పోలీస్ కమిషనర్ ములుగు ఎస్పీ కేకన్ తో పాటు ఇతర పోలీస్ అధికారులతో జాతర బందోబస్త్ ఏర్పాట్లపై చర్చించారు.

## పేదలందరికీ సొంతింటి కల సాకారం చేయడమే ప్రభుత్వ లక్ష్యం

**మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**

**పాత విస్సిపేటలో ఇందిరమ్మ ఇల్లు ప్రారంభించిన మంత్రి**



భూపాలపల్లి సూర్య ప్రతినిధి జనవరి 24 మేజర్ న్యూస్:పేదలందరికీ సొంత ఇంటి కలను సాకారం చేయడమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమనిరాష్ట్ర వ్యవసాయ, చేనేత, జౌళి, సహకార మార్కెటింగ్ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరావు అన్నారు.మొగుళ్ళ పల్లి మండలం పాత విస్సిపేట గ్రామానికి చెందిన ఇందుర్తి ఓంకార్యు మంజూరైన ఇందిరమ్మ ఇల్లును శనివారం రాష్ట్ర వ్యవసాయ, చేనేత, జౌళి, సహకార మార్కెటింగ్ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరావు ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పేదలందరికీ సొంత ఇంటి కలను సాకారం చేయడమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. అర్హులైన ప్రతి లబ్ధిదారునికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా నిరంతరం కృషి చేస్తోందన్నారు. గృహ నిర్మాణ పథకాల ద్వారా పేద కుటుంబాలకు భద్రతతో పాటు సామాజిక గౌరవం లభిస్తుందని పేర్కొన్నారు.ఇంటి ప్రారంభోత్సవం అనంతరం లబ్ధిదారుడు ఇందుర్తి ఓంకార్న మంత్రి శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, గృహ నిర్మాణ శాఖ పీడీ లోకిలాల్, ప్రజా ప్రతినిధులు, అధికారులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.



# వేం నరేందర్ రెడ్డి కేసముద్రం మండల వాసుడు కావడం ప్రజల అదృష్టం

మొదటి పేజీ తరువాయి..

రూ.15 కోట్ల వ్యయంతో చేపట్టనున్న 50 పడకల కమ్యూనిటీ హెల్త్ సెంటర్ నిర్మాణ పనులకు, రూ.62 కోట్ల వ్యయంతో కేసముద్రం మున్సిపాలిటీలో చేపట్టనున్న రోడ్లు, డ్రైనేజీ,ఇతర వివిధ అభివృద్ధి పనులకు, రూ.60 కోట్ల వ్యయంతో నిర్మించనున్న పాలిటెక్నిక్ కళాశాల భవన నిర్మాణ పనులకు రాష్ట్ర రవాణా సంస్థ ,బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, పంచాయతీ రాజ్ గ్రామీణ అభివృద్ధి గ్రామీణ మంచినీటి సరఫరా, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి, సీఎం సలహాదారులు వేం నరేందర్ రెడ్డి మహబూబాబాద్ పార్లమెంటు సభ్యులు పోరిక బలరాం నాయక్, ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్, డోర్నకల్ ఎమ్మెల్యే,ప్రభుత్వ విప్ రామచంద్రు నాయక్, రాష్ట్ర రోడ్స్ అండ్ బిల్డింగ్స్ ప్రిన్సిపల్ సెక్రటరీ వికాస్ రాజ్, రాష్ట్ర ఆర్టీసీ మేనేజింగ్ డైరెక్టర్ నాగిరెడ్డి, మహబూబా బాద్ జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్ తో కలిసి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మున్సిపల్ కేంద్రంలో ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ... రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎన్నో కార్యక్రమాలు









చేపట్టామని,ఇప్పుడు నియోజకవర్గంకు 3500 ఇందిరమ్మ ఇళ్లు,గిరిజన ప్రాంతాల్లో మరో వెయ్యి అదనంగా ఇచ్చామని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి 8 ట్రాక్టర్ల ఇసుక ఉచితంగా ఇస్తున్నామని,మహిళలకు ఆర్టీసీ బస్సు లో ఉచిత ప్రయాణం అందిస్తున్నా మని, రెండు ఏళ్లలో 9 వేల కోట్లు ప్రభుత్వం ఆర్టీసీకి చెల్లించిందని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. 200 యూనిట్ల ఉచిత విద్యుత్.500 కే గ్యాస్ అంది స్తున్నామని, సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని ,నూత నంగా రేషన్ కార్డులు పంపిణీ చేశామని,మహిళా సంఘాలకు వడ్డీలేని రుణా లు ఇవ్వడం జరుగుతుందని,ఆర్థిక ఇబ్బందులు ఉన్న అనేక కార్యక్రమాలు అందిస్తు న్నామని,కొన్ని హామీలు ఉన్నాయి.. రాబోయే రోజుల్లో అమలు చేస్తామని అన్నారు. గీతా వృత్తిదారులకు కాటమయ్య రక్షణ కవచాలు అందిస్తు న్నామని,ప్రభుత్వం ప్రజల గౌరవాన్ని పెంచే విధంగా సంక్షేమం కార్యక్రమాలు అమర్ పరుస్తుందని రాష్ట్రమంత్రి పున్నం ప్రభాకర్ పేర్కొన్నారు.

ఉక్కు మహిళ ఇందిరా గాంధీ స్ఫూర్తితో మహిళలు సంతోషంగా ఉండాలనే అనేక పథకాల అమలు రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి,గ్రామీణ మంచినీటి సరఫరా స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి సీతక్క ఉక్కు మహిళా ఇందిరా గాంధీ స్ఫూర్తితో మహిళలు సంతోషంగా ఉండాలని ప్రజా పాలన ప్రభుత్వం అనేక పథకాలు తీసుకొచ్చిందని రాష్ట్ర మంత్రి ధన సరి సీతక్క అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన 48 గంటల్లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభించిందని,ఫ్యూడల్ మెంటాలిటీ ఉన్న వాళ్లు ఫ్రీ బస్ మీద కుట్ర పన్ని అనేక కథనాలు చేశారని అన్నారు.గత ప్రభుత్వం పావలా వడ్డీ అని ,వైఎస్ఆర్ అభయ హస్తం కింద ఉన్న 1800 కోట్లు వాడుకున్నారని, రెండు సంవత్సరాలుగా తమ ప్రభుత్వం 40 వేల కోట్లు వడ్డీలేని రుణాలు ఇచ్చిందని,ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ లు ,మహిళా షాపులు , ధాన్యం కొనుగోలు కేంద్రాలు ,మిల్లులు ,ఆర్టీసీ బస్సులు మహిళా సంఘాలకే ఇవ్వడం జరుగుతుందని,ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తున్నాం ఇల్లు కట్టుకునే వారికి మహిళా సంఘాల నుండి ముందస్తుగా లక్ష రూపాయలు అందిస్తున్నామని,మహిళా సంఘం సభ్యులు ఏదైనా ప్రమాదం తో చనిపోతే రూ.10 లక్షల అందిస్తున్నామని,గత 2 సంవత్సరాలుగా 410 మంది చనిపోతే సీఎం రేవంత్ రెడ్డి మేనమామగా అండగా ఉండి 41 కొట్లు అందించడం జరిగిందని,వాళ్ళు తీసుకున్న లోన్ భీమా పెట్టడం జరిగిందని రాష్ట్ర మంత్రి సీతక్క తెలిపారు.60 ఏళ్ల దాటిన వారిని సైతం మహిళా సంఘంలో ఉంచుతున్నామని,1200 కోట్లు వడ్డీ డబ్బులు జమ అవుతాయని మహిళలు సంతోషంగా ఉన్నప్పుడే ఆ ఇల్లు సంతోషంగా ఉంటుం దని



,మహిళలకు పెండింగ్ లో ఉన్న నెలకు రూ.2500 హామీని రాబోయే రోజుల్లో నెరవేరుస్తామని, కేసము ద్రం మహిళ సంఘాలకు 2 బస్సులు ఇస్తున్నామని, వేం నరేందర్ రెడ్డి సహకారంతో కేసముద్రం ము న్సిపాలిటీ అన్ని విధాలుగా అభివృద్ధి జరుగుతుం దని రాష్ట్ర మంత్రి సీతక్క పేర్కొన్నారు.మేము 3 నెలల కాలంలోనే చితశుద్ధి తో మేడారం ఆల యాలు అభివృద్ధి చేశామని,ఆడబిడ్డలకు ఎదగని వ్వాలని రాష్ట్ర మంత్రి ధనసరి సీతక్క అన్నారు.

### ప్రభుత్వం చేసిన అభివృద్ధికి ఓటు వేయండి.. రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి...

కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధికి ఓటు వేయండి అని రాష్ట్ర మంత్రి వాకిలి శ్రీహరి అన్నారు. దేశమంతా తెలంగాణ వైపు చూసేలా సమ్మక్క సారలమ్మ జాతరను ఘనంగా నిర్వహిస్తున్నట్లు రాష్ట్రమంత్రి శ్రీహరి తెలిపారు. తెలంగాణ ప్రభుత్వంలో మంత్రులు సీతక్క, పొన్నం ప్రభాకర్, సీఎం సలహాదారులు వేం నరేందర్ రెడ్డిలు కీలకంగా ఉన్నారని, మహబూబా బాద్ జిల్లాకు గత పది ఏళ్లలో తీసుకురాని నిధులను వేం నరేందర్ రెడ్డి రెండేళ్లలోనే తీసుకువచ్చారని, కేసముద్రంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్నామని రాష్ట్ర మంత్రి వాకిడి శ్రీహరి తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో సీఎం రేవంత్ రెడ్డి మహిళల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించారని, ఎన్నికల్లో గెలవగానే మహిళల కోసం ఆర్టీసీలో ఉచిత బస్సు ప్రయాణం అమలు చేశారని, కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలని సంకల్పంతో సీఎం రేవంత్ రెడ్డి ముందుకు పోతున్నారని రాష్ట్ర మంత్రి శ్రీహరి అన్నారు. మహిళలకు అధికారం ఇస్తే కుటుంబం ఆరోగ్యంగా ఉంటుందని, మహిళలు మహిళా సంఘాలు తీసుకున్న రుణాలు మాఫీ చేశామని రాష్ట్ర మంత్రి వాకిడి శ్రీహరి తెలిపారు. రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత తెలంగాణలో అభివృద్ధి పరుగులు పెడుతుంది.

### కేసముద్రం మండలాన్ని అభివృద్ధి పరుస్తున్న సీఎం రేవంత్ రెడ్డికి రుణపడి ఉంటాం సీఎం సలహాదారులు వేం నరేందర్ రెడ్డి

రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి సారధ్యంలోని ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అభివృద్ధి పరుగులు పెడుతుందని సీఎం సలహాదారులు నరేందర్ రెడ్డి అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఆశీస్సులతో నూతనంగా ఏర్పాటుచేసిన కేసముద్రం మున్సిపాలిటీ తో పాటు కేసముద్రం మండలాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్నట్లు వేం నరేందర్ రెడ్డి అన్నారు. గతంలోనే కేసముద్రం మున్సిపాలిటీ లో ప్రభుత్వ డిగ్రీ కళాశాల,పాలిటెక్నిక్ కళాశాల ఏర్పాటు చేయడంతో పాటు 50 పడకల ఆసుపత్రి, పాలిటెక్నిక్ కళాశాల భవన నిర్మాణానికి, మున్సిపాలిటీలోని అంతర్గత రోడ్ల నిర్మాణ పనులకు, కేసముద్రం బస్ స్టేషన్ నిర్మాణ పనులకు రూ.141 కోట్లు నిధులు మంజూరు చేసిన సీఎం రేవంత్ రెడ్డి తో పాటు రాష్ట్ర మంత్రులకు కేసముద్రం మండల ప్రజలు రుణపడి ఉంటారని సీఎం సలహాదారులు వేం నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షురాలు డాక్టర్ ఉమా మురళి నాయక్, కేసముద్రం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి, డీసీసీ మాజీ అధ్యక్షులు జెన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ కేసముద్రం మండల అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు, జిల్లా రోడ్డు ట్రాన్స్ పోర్ట్ అథారిటీ సభ్యులు రావుల మురళి, డీసీసీ ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి, టీపీసీసీ మాజీ సభ్యులు గుగులోత్ దస్రూ నాయక్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు, మండల తహసీల్దార్ వివేక్, ఎంపీడీవో క్రాంతి, సీనియర్ నాయకులు కదిర సురేందర్, బండారు దయాకర్, బండారు వెంకన్న, నీలం దుర్గేష్, పోలేపాక నాగరాజు, చిలువేరు సమ్మయ్య గౌడ్, దామర కొండ ప్రవీణ్ కుమార్, ఇనుగుర్తి మండల పార్టీ అధ్యక్షులు కూరెల్లి సతీష్ తో పాటు పలువురు అధికారులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ప్రజల రక్షణ కోసం

# 24X7 పనిచేస్తాం



### వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్

హనుమకొండ సూర్యప్రతినిధి, జనవరి 24, మేజర్ న్యూస్ సూర్య: సమాజన రక్షణ కై 247 పనిచేయాల్సి ఉంటుందని పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ తెలిపారు. పోలీస్ కమిషనరేట్ ఆర్మ్డ్ రిజర్వ్ పోలీసులకు పదిహేను రోజుల పాటు నిర్వహించిన పున:శ్చరణ శిక్షణ తరగతులు శనివారం ముగిసాయి. ఈ ముగింపు కార్యక్రమానికి వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ముఖ్య అతిథి గా పాల్గొని సాయుధ పోలీసుల గౌరవ వందనం స్వీకరించిన పోలీస్ కమిషనర్ సిబ్బంది నిర్వహించిన పోలీస్ పరేడ్ ను తిలకించారు.అనంతరం





పోలీస్ కమిషనర్ మాట్లాడు నిరంతరం సాధన చేయడం ద్వారా విధుల్లో మరింత రాణించగలమని అన్నారు. పున:శ్చరణ శిక్షణ తరగతుల ద్వారా నేర్చుకున్నా అంశాలపై సిబ్బంది పట్టు సాధించాలని పేర్కొన్నారు. శిక్షణలో వివిధ విభాగాల్లో ప్రతిభ కనబరిచిన సిబ్బందికి రివార్డులను అందజేయడం జరుగుతుందని పోలీస్ కమిషనర్ తెలిపారు.కార్యక్రమంలో సెంట్రల్ డీసీపీ దార కవిత, అదనపు డీసీపీలు రవి, సురేష్ కుమార్, శ్రీనివాస్, ట్రైనీ ఐ. పీ. ఎస్ మనీషా నెహ్రా, ఏసీపీలు జితేందర్ రెడ్డి, నాగయ్య, సురేంద్ర, అంతయ్య, ఆర్. ఐ లు సతీష్, చంద్రశేఖర్, శ్రీధర్ తో పాటు పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

## ఆదివాసీ టీచర్స్ ఫెడరేషన్ క్యాలెండర్ ఆవిష్కరణ

వెంకటాపురం నూగూరు, జనవరి 24 సూర్య మేజర్ న్యూస్: ములుగు జిల్లా వెంకటాపురం మండలం లోని చిరుతపల్లి ఆశ్రమ ఉన్నత పాఠశాలలో శనివారం మండల విద్యాశాఖాధికారి జీవివి సత్యనారాయణ, హెడ్మాస్టర్ ఎం. సోమ్లా నాయక్ల చేతుల మీదుగా ఆదివాసీ టీచర్స్ ఫెడరేషన్ నూతన క్యాలెండర్ను ఆవిష్కరించడం జరిగింది . ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో సంఘం రాష్ట్ర ప్రచార కార్యదర్శి సపక నాగరాజు మాట్లాడుతూ ఉద్యోగులకు తక్షణమే పీఆర్సీ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఆసియా ఖండంలోనే ఆదివాసీ (గిరిజన) కుంభమేళాగా పేరుగాంచిన మేడారం సమ్మక్క-సారలమ్మ జాతరకు రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 28, 29, 30 తేదీల్లో మూడు రోజులు సెలవులు ప్రకటించాలని కోరారు. అలాగే నూతన పింఛన్ విధానాన్ని రద్దు చేసి, పాత పింఛన్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేయడం జరిగిందిచే. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు పేరే జానకిరావు, యు. రాంబాబు, ఎట్టీ బాబురావు, పి. నాగేశ్వరరావు, బి. జయరాం, బి. జీవనజ్యోతి, ఎ. భాగ్యలక్ష్మి, టి. వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.





### గణతంత్ర దినోత్సవ ఏర్పాట్లు

## త్వరగా పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



జనగామ జిల్లా సూర్యప్రతినిధి, జనవరి 24, మేజర్ న్యూస్ సూర్య : ఈ నెల 26 న భారత గణ తంత్ర దినోత్సవం సందర్భంగా ఏర్పాట్లు త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్≡ అన్నారు.వేడుకలు జరిగే ధర్మ కంచ స్టేడియం ని శనివారం అదనపు కలెక్టర్ బెన్ షాలోమ్, డీసీపీ రాజమహేంద్ర నాయక్ తో కలిసి కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఏర్పాట్లను పరిశీలించారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రోటోకల్ ప్రకారం గా డయాస్ ఏర్పాట్లు, వివిధ రకాల పూలతో అందం గా ముస్తాబు, వివిధ విభాగలుగా సీటింగ్ గ్యాలరీ లు,మైదానం అంత పరిశుభ్రం గా ఉంచడం, బారికేడ్ ల ఏర్పాటు, తాగునీరు వసతి, అంబులెన్స్, ఫైర్ వాహనం మొదలగు అంశాల మీద సంబంధిత అధికారులకు కలెక్టర్ పలు ఆదేశాలు జారీ చేశారు. కార్యక్రమం లో ఏసీపీ పండరి చేతన్, ఆర్డివో గోపి రాం, డి ఆర్ డి ఏ పీడీ వసంత, మున్సిపల్ కమిషనర్, ఆర్ అండ్ బి, విద్య, మెడికల్, పంచాయతీ రాజ్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు

## ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు



చిట్యాల, జనవరి 24, మేజర్ న్యూస్: మేడారం మహా జాతర నేప థ్యం లో మండల పరిధిలో ఇసుక రవాణాపై కఠిన చర్యలు తప్పవని, ఇసుక రవాణా పై ఆంక్షలు విధి స్తు న్నట్లు ఎస్ఐ శ్రావ ణ్ కుమార్ తెలి పారు. శనివారం మండల కేంద్రంలో ఎస్ఐ మాట్లా డుతూ ట్రాక్టర్ నిర్వాహకులు నిబంధనలు అతిక్రమిస్తే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని ఆయన హెచ్చరించారు. ఈ నెల 26 నుండి ఫిబ్రవరి 1 వరకు వరకు ఎలాంటి ఇసుక రవాణా కు అనుమతులు లేవన్నారు.ప్రభుత్వ ఆదేశాలను ధిక్కరించి అక్రమంగా ఇసుక ను ఎవరైనా దొంగచాటుగా తరలిస్తే వాహనాలను సీజ్ చేసీ సంబంధిత వ్యక్తులపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని ఎస్ఐ తెలిపారు.

# కోటగుళ్లలో కాకతీయుల కుడ్యచిత్రాలను సంరక్షించాలి

**మూడు రోజులపాటు టార్చ్ ఆధ్వర్యంలో చిత్రాల పరిశీలన**

**కుడ్యచిత్రాలను భావితరాలకు అందించాలని**

**టార్చ్ కార్యదర్శి అరవింద్ ఆర్య విజ్ఞప్తి**

**టార్చ్ ఆధ్వర్యంలో పురావస్తు శాఖ ఉన్నతాధికారులకు లేఖలు**





గణపురం రూరల్, జనవరి 24 మేజర్ న్యూస్ సూర్య: కాకతీయుల చారిత్రక సంపద కోటగుళ్లు ఆలయంలో ఉన్న సుమారు 800 ఏళ్ల నాటిఅరుదైన కుడ్యచిత్రాలను భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని టీం ఆఫ్ రీసెర్చ్ ఆన్ కల్చర్ హెరిటేజ్ (టార్చ్) కార్యదర్శి చరిత్రకారుడు అరవింద్ ఆర్య అన్నారు. గత మూడు రోజులుగా కోటగుళ్ళు ఆలయ సముదాయాల్లో కుడ్య చిత్రాలను టార్చ్ ఆధ్వర్యంలో నలుగురు బృందం పరిశీలించి ఫోటోలు వీడియోలు చిత్రీకరించారు. ఈ సందర్భంగా అరవింద్ ఆర్య మాట్లాడుతూ శిల్ప సంపద నిర్లక్ష్యానికి గురవుతున్నాయని ఆలయ రాతి దూలాలు, పైకప్పు పలకలపై సహజ రంగులతో చిత్రించిన నర్తకులు, కిన్నెరలు, హంసలు వంటి దృశ్యాలు నేటికీ కాకతీయుల కళా నైపుణ్యానికి నిదర్శనంగా నిలుస్తున్నాయని కాలక్రమంలో వాతావరణ ప్రభావాలు, సరైన సంరక్షణ లేకపోవడం వల్ల ఈ చిత్రాలు మసకబారుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.కుడ్య చిత్రాలకు సంబంధించిన అంశాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడం జరిగిందన్నారు. కోటగుళ్లలోని కాకతీయ కాలపు కుడ్యచిత్రాలను శాస్త్రీయ పద్ధతుల్లో పరిరక్షించేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని, పురావస్తు శాఖను కోరారు.కాకతీయుల పాలనా కాలం తెలంగాణ చరిత్రలో ఒక సువర్ణాధ్యాయమని వారి వారసత్వానికి ఈ కుడ్యచిత్రాలు కీలక ఆధారాలని అరవింద్ ఆర్య తెలిపారు. శిల్పకళతో పాటు చిత్రలేఖనంలో కూడా కాకతీయులు ఎంత నిష్ణాతులో ఈ చిత్రాలు స్పష్టంగా చూపిస్తున్నాయని ఆయన అన్నారు. సరైన పరిరక్షణ లేక ఇప్పటికే 90 శాతం చిత్రాలు పాడయ్యాయని , వీటిని తక్షణం కాపాడాల్సిన అవసరం ఉందని ఈ విషయమై పురావస్తు శాఖ డైరెక్టర్కు లేఖ ద్వారా వినతి చేసినట్లు తెలిపారు. ప్రభుత్వం వెంటనే స్పందించి కోటగుళ్లలోని ఈ అమూల్యమైన కుడ్యచిత్రాలను కాపాడితే, భవిష్యత్ తరాలకు కాకతీయుల కళా వైభవాన్ని అందించినట్లవుతుందని అరవింద్ ఆర్య అన్నారు. ఈ పరిశోధనలో తాళ్ల పెల్లి నందకిషోర్, అరుణ్ కుమార్ నలిమెల , నవీన్,లు పాల్గొన్నారు.





# నాయి బ్రాహ్మణులు ఐక్యతతో అభివృద్ధి సాధించాలి

**మండల కేంద్రంలో క్యాలెండర్ ఆవిష్కరణ**

జెడి మల్లంపల్లి జనవరి, 24 (మేజర్ న్యూస్ సూర్య): నాయి బ్రాహ్మణులు ఐక్యతతో అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలని నాయి బ్రాహ్మణ సంఘం నేతలు పిలుపునిచ్చారు. జెడి మల్లపల్లి మండల కేంద్రంలో శనివారం రాష్ట్ర కల్యాణ కట్టల కార్యవర్గ సభ్యుడు మురహరి శ్రీకాంత్, నాయి బ్రాహ్మణ నాయకుడు భారత రత్న కస్తూరి ఠాకూర్ జయంతి సందర్భంగా మల్లంపల్లి మండల నూతన సర్పంచ్ శ్యామరావు, ఉపసర్పంచ్ అంకం సురేష్, మల్లంపల్లి రాజకీయ ప్రముఖుల, మల్లంపల్లి మండల నాయి బ్రాహ్మణ కుల సమక్షంలో తెలంగాణ నాయి బ్రాహ్మణ సంఘం నూతన క్యాలెండర్ ఆవిష్కరణ జరిగింది. ఆవిష్కరణ అనంతరం మల్లంపల్లి నాయి బ్రాహ్మణ ఉప అధ్యక్షులు మొగిలిచెర్ల తిరుపతి సమక్షంలో జరిగిన సమావేశంలో మురహరి శ్రీకాంత్ మాట్లాడుతూ ములుగు జిల్లా నాయి బ్రాహ్మణ శాఖ్యులు సమిష్టిగా ముందుకు పోవాలని పిలుపునిచ్చారు. మేడారం జాతరలో ములుగు నాయి బ్రాహ్మణ కుల సభ్యులకు ఆధార్, కుల సర్టిఫికెట్ చూసి ఉచిత గుర్తింపు కార్డులు ఇవ్వాలని, వారికీ భోజన వసతి ఏర్పాటు చేయాలనీ, మేడారంలో కీలకంగా పాత్ర పోషించే ములుగు నాయి బ్రాహ్మణనులకు మేడారం టస్ట్ బోర్డులో స్థానం కల్పించాలని కోరారు. మేడారం జాతర తల నీలాల భాగంగా ప్రభుత్వనికి కోట్లల్లో ఆదాయం వస్తుందని తల నీలాల ఆదాయంలో ములుగు నాయి బ్రాహ్మణనులకు వాటా ఇవ్వాలని డిమాండ్ చేసారు. తలనిలాల



సేకరణలో భాగంగా వాలింటర్ గా చేసే వారు కల్యాణ కట్టలలో నాయి బ్రాహ్మణ వృత్తి చేసే నాయి బ్రాహ్మణ వారిపై దాడులు చేస్తున్నారని అలాంటి దాడులు చేస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఈ సమావేశంలో మల్లంపల్లి గ్రామ నాయి బ్రాహ్మణ ఉప అధ్యక్షులు మొగిలిచెర్ల తిరుపతి, గౌరవ అధ్యక్షులు మారహరి కుమారస్వామి, సభ్యులు రాజమల్లు, నరేష్, విజేయ్ కాంత్, శేషి కాంత్. శ్రీనివాస్, కోటి, శ్రీను పాల్గొన్నారు.



# రాష్ట్ర బార్ కౌన్సిల్ ఎన్నికలపై జిల్లా బార్ అధ్యక్షులతో సమావేశం

వరంగల్ లీగల్: జనవరి 24: మేజర్ న్యూస్ (సూర్య)ఈ నెల 30 న జరుగబోవు రాష్ట్ర బార్ కౌన్సిల్ ఎన్నికల నేపథ్యంలో హై పవర్ ఎలక్షన్ కమిటీ ఆధ్వర్యంలో, రిటర్నింగ్ ఆఫీసర్ జస్టిస్ యతిరాజులు బృందం రాష్ట్రంలోని అన్ని జిల్లాల బార్ అసోసియేషన్ ల అధ్యక్షులతో ఎన్నికల అవగాహన సమావేశాన్ని హైకోర్టు ప్రాంగణంలోని బార్ కౌన్సిల్ కార్యాలయ సమావేశ మందిరంలో శనివార ఏర్పాటు చేశారు.ఈ సమావేశంలో పోలింగ్ నిర్వహణకు సంబంధించిన విధివిధానాలు, పాటించవలసిన నిబంధనలు, ఎన్నికల ప్రక్రియలో అనుసరించాల్సిన సూచనలు, పోలింగ్ అధికారుల బాధ్యతలపై అవగాహన కల్పిస్తూ, ఎన్నికలు సజావుగా పారదర్శకంగా నిర్వహించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై స్పష్టమైన మార్గదర్శకాలు ఇచ్చారు.ఈ సమావేశంలో వరంగల్, హనుమకొండ జిల్లాల బార్ అసోసియేషన్ ల అధ్యక్షులు వలుస సుధీర్, పులి సత్యనారాయణ, వరంగల్ బార్ ప్రధాన కార్యదర్శి డి రమాకాంత్, తొర్రూర్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు ముకుంద రావు, వివిధ జిల్లాల బార్ అసోసియేషన్ ల అధ్యక్షులు, పోలింగ్ అధికారులు తదితరులు హాజరయ్యారు.

# కరెంట్ షాక్ తో దున్నపోతు మృతి



చిట్యాల, జనవరి 24 మేజర్ న్యూస్: ప్రమాదవశాత్తు కరెంట్ షాక్ తో దున్నపోతు మృతి చెందిన సంఘటన మండలం లోని జూకల్ గ్రామంలో శుక్రవారం సాయంత్రం చోటు చేసుకుంది. గ్రామస్తులు కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన గజనాల సుభాష్ చందర్ అనే పాడి రైతుకు చెందిన దున్నపోతు శుక్రవారం గ్రామ శివారులో మేతకు వెళ్ళింది. ఈ క్రమంలో కరెంట్ తీగలు తగలడంతో అక్కడికక్కడే మృతి చెందింది. మృతి చెందిన దున్న విలువ రూ.50 వేలు ఉంటుందని, బాధిత రైతును ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు.

# విద్యార్థులకు టీ షర్టుల పంపిణీ




మహదేవపూర్ జనవరి 24,మేజర్ న్యూస్ సూర్య: మండలంలోని బొమ్మపూర్ ఎస్సీ కాలనీ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు డిటిఎఫ్ మండల శాఖ ఆధ్వర్యంలో బొమ్మపూర్ ఉపసర్పంచ్ వెన్నపురెడ్డి సురేందర్ రెడ్డి ఆర్థిక సాయంతో విద్యార్థులకు టీ షర్టుల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ పురుషోత్తం రెడ్డి మాట్లాడుతూ సహాయం అందించే వారిని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నానని మరింత మంది ముందుకు వచ్చి విద్యాభివృద్ధికి చేయూత నివ్వాలని ఆయన కోరారు. డిటిఎఫ్ మండల శాఖ అధ్యక్షుడు మడక మధు మాట్లాడుతూ విద్యార్థులే దేశానికి భవిష్యత్తు అని వారి అభివృద్ధికి డీటీఎఫ్ తరపున కృషి చేస్తున్నామని సురేందర్ రెడ్డి సహకారానికి మధు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గ్రామ సర్పంచ్ చీర్ల చంద్రశేఖర్ రెడ్డి టీ షర్టుల దాతను అభినందించారు. ఈ కార్యక్రమంలో డిటిఎఫ్ జనరల్ సెక్రెటరీ సారంగపాణి, స్టేట్ కౌన్సిలర్ ప్రభాకర్ రెడ్డి, వార్డు సభ్యులు నిరంజన్, గ్రామస్తులు మడక బాపురెడ్డి, దేవేందర్, పృథ్వి, సతీష్ తో పాటు విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఉపాధిహామీ పథకాన్ని బిజెపి ప్రభుత్వం కావాలనే నిర్వీర్యం చేస్తుంది

మహాదేవపూర్, జనవరి 24.మేజర్ న్యూస్ సూర్య: జాతీయ ఉపాధిహామీ పథకాన్ని కేంద్ర బిజెపి ప్రభుత్వం కావాలనే నిర్వీర్యం చేస్తుందని జిల్లా గ్రంధాలయ చేర్మెన్ కోట రాజబాబు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అక్బర్ ఖాన్ అన్నారు.టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, రాష్ట్ర మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, పీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిల్ల శ్రీను బాబు ఆదేశాల మేరకు కాంగ్రెస్ నాయకులు మండలంలో నిరసన వ్యక్తం చేశారు.మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం నిర్వీర్యం చేస్తూ అమలు చేస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు ఉపాధి హామీ పనులు జరుగుతున్న ప్రాంతానికి వెళ్లి, అక్కడ పని చేస్తున్న కూలీలను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పనిదినాలు తగ్గడం, వేతనాల చెల్లింపులో తీవ్ర





జాప్యం పనులు జరుగుతున్నా ప్రదేశంలో వసతులు కల్పించక తాము ఎన్నో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని కూలీలు నాయకులకు వివరించారు. దినికి కాంగ్రెస్ నాయకులు కూలీలకు సంఘీభావం ప్రకటించారు.ఈ సందర్భంగా జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ కోట రాజబాపు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అక్బర్ ఖాన్ లు మాట్లాడుతూ గ్రామీణ పేదప్రజలకు జీవనాధారమైన ఉపాధి హామీ పథకాన్ని బీజేపీ ప్రభుత్వం కావాలనే నిర్వీర్యం చేస్తోందని వారు ఆరోపించారు. ఉపాధి కూలీలకు పనిదినాలు తగ్గించడం, వేతనాల చెల్లింపులో తీవ్ర జాప్యం చేయడం వల్ల గ్రామీణ పేద కుటుంబాలను ఆర్థికంగా నలిపేస్తోందని అగ్రహం వ్యక్తం చేశారు.గ్రామీణ పేద కూలీలకు వెంటనేసంవత్సరానికి వంద రోజుల పని హక్కు కల్పించాలి డిమాండ్ చేశారు.వారికిసకాలంలో పూర్తి వేతనాలు చెల్లించాలని ఉపాధి హామీ పనులపై గ్రామ పంచాయతీలకు పూర్తి అధికారాలు ఇవ్వాలన్నారుకాంట్రాక్టర్ల రహిత ఉపాధి హామీ పథకం అమలు చేయాలని కాంగ్రెస్ నాయకులు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఉపాధి హామీ పథకాన్ని మరింత బలోపేతం చేసి, గ్రామీణ కూలీల హక్కులను కాపాడుతామని వారు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ కోట రాజబాపు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అక్బర్ ఖాన్, మాజీ ప్యాక్స్ చైర్మన్ వమన్ రావు, నాయకులు అన్సార్, జగదీష్, రవి చందర్, గడ్డం శ్రీను, చక్రమ్, హరీష్, సోహెల్, సురేందర్, గట్టయ్య, హకీమ్ తదితరులు పాల్గొన్నారు.




## ప్రభుత్వ కళాశాలకు బోర్డుల బహుకరణ

చిట్యాల, జనవరి 24 మేజర్ న్యూస్: మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చిట్యాల గ్రామస్తులైన రూప నైట్ (కోడెల రూప) రయాన్ నైట్ దంపతుల కూతురు పుట్టిన రోజు సందర్భంగా శనివారం 30 వేల విలువ గల 5 పెద్ద వైట్ బోర్డులు కళాశాలకు బహుమతి గా అందజేశారు. రాయన్ నైట్ రూప నైట్ లు అమెరికా లో ఉద్యోగం చేస్తూ వారి కుమార్తె రియా నైట్ పుట్టిన రోజు సందర్భంగా శనివారం ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు ఈ వైట్ బోర్డులు బహుమతి గా ఇచ్చినారు. ఒక్కొక్క బోర్డు ఆరువేల రూపాయల విలువ ఉంటుందని వీటితో పాటు ఐదు డస్టర్లు, 15 మార్కర్లు బహుమతిగా ఇచ్చినారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ శ్రీదేవి మాట్లాడుతూ కళాశాల విద్యార్థులకు విద్య బోధన కోసం వైట్ బోర్డులు ఎంతగానో ఉపయోగపడతాయన్నా రు. ఈ సందర్భంగా రియానైట్ కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. అదే విధంగా వారి తల్లిదండ్రులైన రయాన్ నైట్ రూప నైట్ దంపతులకు కళాశాల విద్యార్థుల తరపున టీచింగ్, నాన్ టీచింగ్ స్టాఫ్ తరపున ప్రత్యేక కృతజ్ఞత అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కోడెల సదానందం, లెక్చరర్లు బాలకృష్ణ, యుగేందర్, సురేష్, తిరుమల్ రావు, కరుణాజీ, ఉమాదేవి, రమేష్, ఉమ, కళాశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# ఉపాధి హామీ పేరు మార్పుపై కాంగ్రెస్ నిరసన



చిట్యాల, జనవరి 24 మేజర్ న్యూస్: మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో మహాత్మా గాంధీ పేరు మార్పు పై బిజెపి పార్టీకి వ్యతిరేకంగా శనివారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గూట్ల తిరుపతి మాట్లాడుతూ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో మన్మోహన్ సింగ్ ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు జాతీయ ఉపాధి హామీ పథకాన్ని అమల్లోకి తెచ్చిందని అన్నారు. దేశానికి స్వాతంత్రం తెచ్చిన మహానుభావుడు మహాత్మా గాంధీ పేరుతో వలసలను ఆపడానికి, కూలీలకు ఉపాధి కల్పించడానికి జాతీయ ఉపాధి హామీ పథకాన్ని కొనసాగించిందన్నారు. మహాత్మా గాంధీ పేరును మారుస్తూ బిజెపి పార్టీ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ గాంధీ పేరుని తీసేసి రాంజీ పేరును తీసుకువచ్చి గాంధీ పేరును రూపుమాపాలని ఉద్దేశంతో కుట్ర రాజకీయాలను ప్రతి ఒక్క కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా, మండల నాయకులు మొకిరాల మధు వంశీకృష్ణ, దొడ్డి కిష్టయ్య, చిలుకల రాయకొమురు, గడ్డం కొమురయ్య, రవీందర్ రెడ్డి, అల్లకొండ కుమార్, తడుక కుమార్, గంగాధరి రవి, బుర్ర లక్ష్మణ్ గౌడ్, మాటికే రవీందర్, తిరుపతి గౌడ్, శరత్, చిలుముల రాజమొగిలి, గుమ్మడి సత్యనారాయణ, ఆరెపెల్లి నర్సింహరాములు, ఆదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ ఘాతంతో రైతు మృతి

### లైన్మెన్ నిర్లక్ష్యంతో మృతి చెందాడని బంధువుల ఆరోపణ

### పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు

జఫర్ ఘడ్,జనవరి 24 మేజర్ న్యూస్ సూర్య : మండలంలోని ఉప్పుగల్ గ్రామంలో పోలానికి నీళ్లు పెట్టేందుకు వెళ్లిన రైతు పెండ్యాల బిక్షపతి (39) ట్రాన్స్ఫార్మర్ పై ఫీజు కొట్టివేయడంతో వేయడానికి వెళ్లి విద్యుత్ ఘాతంతో విద్యుత్ స్తంభం మీది నుండి పడి తీవ్ర గాయాలు కాగా హాస్పిటల్ కి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. సందర్భంగా మృతుడి బంధువులు గ్రామస్తులు జేఎల్ఎం సమాచారం ఇచ్చి ఎల్సీ తీసుకున్న, లైన్మెన్ కుమారస్వామికి నిర్లక్ష్యంతోనే బిక్షపతి చనిపోయాడని ఆరోపిస్తున్నారు. ఘటనపై జేఎల్ఎం, లైన్మెన్ ల పై స్థానిక పోలీస్ స్టేషన్లో మృతుడి భార్య ఫిర్యాదు చేశారు.నిర్లక్ష్యంగా వ్యవహరించిన లైన్మెన్ పై చర్య తీసుకోవాలని గ్రామస్తులు



డిమాండ్ చేస్తున్నారు.

# పోరాటం ముసుగులో వసూళ్లు



### కమీటీల పేరుతో కమీషన్ల దందా..?

### నిర్వాసితులకు మిగిలింది ఓసిపి దుమ్ము దూలే

### రాజకీయాలకు అనుకూలంగా నిర్వాసితుల సమస్యలు

మల్హార్, జనవరి 24 మేజర్ న్యూస్ సూర్య : మండల కేంద్రమైన తాడిచెర్ల లోని టిజి జెన్కో ఓసిపి కి 500 మిట్లర్ల డేంజర్ జోన్లో ఉన్న నివాస గృహాలకు తాము పరిహారం ఇప్పించడమే మా లక్ష్యం అంటూ కొందరు నిర్వాసితుల వద్ద ఒక్కో ఇంటికి రూ 3 వేల నుండి 5వేల వరకు వసూళ్లు చేసినట్టు ఇటీవల పలు తాడిచెర్ల వాట్సాప్ గ్రూపులో వైరల్ అయిన విషయం తెలిసిందే. డేంజర్ జోన్లో ఉన్న నివాస గృహాలు సేకరించాలని తామే పోరాటం చేశాం చేస్తున్నాం తమతోనే సమస్య పరిష్కారం అవుతుంది అని కొందరు చోట మోట నాయకులు చెప్పుకుంటుండగా లేదు తామే పోరాటం చేశామని పరిహారం తాము ఇప్పించి తీరుతాం ఒక్కో ఇంటికి ఇంత కమీషన్ పరిహారం వచ్చాక ఇవ్వాలని కొందరు గత కొద్ది రోజులుగా నిర్వాసితుల సమస్యలను తమ రాజకీయ వేదికలుగా అనుకూలంగా మలుచుకుంటున్నారు. ఏదేమైనా ఇటు ఓసిపి కి డేంజర్ జోన్లో నివాసం ఉంటూ ఎనిమిది ఏళ్ళుగా దుమ్ము ధూళికి, కూలుతున్న ఇళ్లతో నరకం అనుభవిస్తున్నా ప్రజలకు మాత్రం వీల్లతో ఒరిగింది ఏమి లేదు. ఇళ్ల సేకరణ కోసం పోరాటం చేస్తున్నామని వ్యక్తి గతంగా లబ్ది పోందేవారే తప్ప ప్రజల కోసం నిస్వార్థంగా పోరాడేవారే లేరని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఓట్ల కోసం వచ్చి నిర్వాసితుల పట్ల అనుకూలంగా ప్రకటన చేసి ఓట్లు దండుకోవడమే తప్ప చేసేదేం లేదని ప్రజల నుంచి ఆరోపణలు వినిపిస్తున్నాయి. తమ కోసం ఎవరు రారు తామే పోరాటం చేసి ఓసిపి మైన్ పనులు అడ్డుకోవడం కోసం పోరాటం చేయడమే ఏకైక మార్గమని చోట మోట నాయకులతో ఒరిగేది లేదని నాయకుల నమ్ము కుం టే నట్టేట మునుగుడేనా అని పలువురు నిర్వాసితుల నుండి వ్యక్తం అవు తున్న మాట. మొత్తం మీద డేంజర్ జోన్లో ఉన్న నిర్వాసితుల సమస్యల పట్ల ఇటు అధికారులు, ప్రజాప్రతినిధులకు చెవిటి వాని ముందు శంఖం ఊదిన చందంగా ఉందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైన అధికా రులు, ప్రజాప్రతినిధులు తాడిచెర్ల డేంజర్ జోన్ గృహాలను సేకరించేందుకు స్పష్టమైన ప్రకటన జారీ చేసి నిర్వాసితులకు పరివారం ఇప్పించి సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో పెద్ద ఎత్తున పోరాటం చేయడం తథ్యం అని నిర్వాసితులు పేర్కొంటున్నారు.

# ఘనంగా జాతీయ బాలిక దినోత్సవం



### ఛాంపియన్స్కు ఘన సన్మానం

భూపాలపల్లి, సూర్య ప్రతినిధి జనవరి 24 మేజర్ న్యూస్: భూపాలపల్లి కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో జాతీయ బాలిక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశాలు, జిల్లా సంక్షేమ అధికారి శ్రీమతి మల్లేశ్వరి సూచన తో జిల్లా మహిళా, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బేటి బచావో-బేటీ పడావో కార్యక్రమంలో భాగంగా ఈ వేడుకలు జరిగాయి.ఈ కార్యక్రమానికి జి సి డి వో శైలజ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మహిళ సాధికారత ఇన్చార్జ్ కోఆర్డినేటర్ కృష్ణ మాట్లాడుతూ బాలిక గర్భంలో ఉన్న దశ నుంచి పుట్టి, పెరిగే వరకు సంక్షేమ శాఖ అండగా నిలుస్తుందని తెలిపారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా పోషకాహారం, ప్రీ స్కూల్ విద్య అందిస్తున్నామని, ఉన్నత చదువుల కోసం ప్రభుత్వ ఆర్థిక సహాయం అందిస్తోందని పేర్కొన్నారు. తల్లిదండ్రులు లేని పిల్లలకు మిషన్ వాత్సల్య పథకం ద్వారా నెలకు రూ.4,000 చొప్పున 70 మందికి అందజేస్తున్నామని తెలిపారు. అలాగే 1098, 181 టోల్ ఫ్రీ నంబర్ల ప్రాధాన్యత, బాలికల రక్షణ, విద్య ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు.జెండర్ స్పెషలిస్ట్ అనూష మాట్లాడుతూ పిల్లల్లో ఏకాగ్రత, పోటీ తత్వం, సమన్వయం తప్పనిసరిగా ఉండాలని, ఈ మూడు గుణాలు ఉంటే ఏదైనా సాధించగలరని అన్నారు. బేటి బచావో-బేటీ పడావో పథకం లింగ వివక్షతను తగ్గించేందుకు తీసుకువచ్చినదని, ఈ పథకం కింద శాఖ ఆధ్వర్యంలో అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. వాటిని పిల్లలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. జిసిడిఓ శైలజ మాట్లాడుతూ ఆడపిల్లలు అన్ని రంగాల్లో ముందుండాలని ఆకాంక్షించారు. ప్రస్తుత కాలంలో మొబైల్ ఫోన్ల వినియోగం ఎక్కువగా ఉండటంతో అది పిల్లలపై ప్రభావం చూపుతోందని, సాధ్యమైనంత వరకు మొబైల్ వాడకం తగ్గించాలని సూచించారు.

సమాజం మారుతున్నప్పటికీ కొన్నిచోట్ల వివక్ష కొనసాగుతోందని, అలాంటి సందర్భాల్లో బాలికలు ప్రశ్నించే ధైర్యం కలిగి ఉండాలని అన్నారు.ఈ సందర్భంగా ప్రతిభ కనబర్చిన ఛాంపియన్స్కు సన్మానం చేశారు. అనంతరం విద్యార్థినులతో ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో మహిళ సాధికారత సిబ్బంది మమత, సురేష్, పాఠశాల అధ్యాపక బృందం, విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.



# మంత్రి తుమ్మలకు కాంగ్రెస్ నేతుల ఆత్మీయ సన్మానం



చిట్యాల, జనవరి 24 మేజర్ న్యూస్: రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావుకు శనివారం మండల కేంద్రంలో కాంగ్రెస్ నేతలు ఆత్మీయ సన్మానం చేశారు. శనివారం మొగుళ్ళపల్లి మండలం ఇస్సిపేటలో జరిగిన గోడౌన్ గిడ్డంగుల నిర్మాణం కార్యక్రమంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, అధికారులు పాల్గొని తిరిగి భూపాలపల్లికి వెళుతున్న క్రమంలో మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గూట్ల తిరుపతి, ముకిరాల మధు వంశీ కృష్ణ, గుమ్మడి సత్యనారాయణ తదితరులు శాలువలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు చిలకల రాయకోమురు దొడ్డి కిష్టయ్య, గడ్డం కొమరయ్య, గుండెపు రెడ్డి రవీందర్ రెడ్డి, అల్లకొండ కుమార్, మటికే రవీందర్, గంగాధరి రవీందర్, బుర్ర లక్ష్మణ్, గుర్రపు తిరుపతి, అల్లం రాజు, చిలుమల రాజమౌళి, గుండ దినేష్, తదితరులు పాల్గొన్నారు.

### రహదారి పై ఉన్న తుమ్మ చెట్లు తొలగింపు

### మల్లారం సర్పంచ్ మేకల రాజయ్య యాదవ్



మల్హార్, జనవరి 24 మేజర్ న్యూస్ సూర్య : మండలంలోని మల్లారం గ్రామ పంచాయతీ పరిధిలో మల్లారం - తాడిచెర్ల ప్రదాన రహదారికి ఇరువైపుల ఉన్న తుమ్మ చెట్లను మల్లారం సర్పంచ్ మేకల రాజయ్య యాదవ్ శనివారం జెసిబి తో తొలగించి రోడ్డును సురక్షితంగా తీర్చిదిద్దారు. ఈ సందర్భంగా మల్లారం సర్పంచ్ మేకల రాజయ్య యాదవ్ మాట్లాడుతూ ప్రజల ప్రయాణంలో ఎలాంటి ప్రమాదం జరగకుండా ఉండేందుకు సుమారు రెండు కిలోమీటర్ల మెరకు ఉన్న తుమ్మ చెట్లను తొలగించినట్లు తెలిపారు. మల్లారం సర్పంచ్ గా ఎన్నికైన నుంచి నిత్యం ప్రజల కోసం రాజయ్య యాదవ్ చేస్తున్న పనులకు మల్లారం గ్రామ ప్రజలు, పలువురు తాడిచెర్ల, కొయ్యూరు ప్రయాణికులు కృతజ్ఞతలు తెలిపారు.

# పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తాం

## - సర్పంచ్ బండి రేణుక శంకర్





పరకాల, జనవరి 24, మేజర్ న్యూస్ సూర్య, నడికుడ మండలం చర్లపల్లి ప్రాథమిక పాఠశాలలో శనివారం చర్లపల్లి గ్రామ పంచాయతీకి నూతనంగా ఎన్నికైన పాలక వర్గానికి చర్లపల్లి ప్రాథమిక పాఠశాలలో ఘనంగా సన్మానించారు. ఈ సమావేశానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు అచ్చ సుదర్శన్ అధ్యక్షత వహించగా సర్పంచ్, వార్డు మెంబర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు అచ్చ సుదర్శన్ మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి, విద్యార్థుల సంఖ్య పెరగడానికి సహాయ సహకారాలు అందించాలని అన్నారు. అనంతరం సర్పంచ్ బండి రేణుకా శంకర్ మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి తమ వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని తెలిపారు. అనంతరం సర్పంచ్ బండి రేణుక శంకర్, ఉప సర్పంచ్ మామిడాల శ్రీనివాస్ రెడ్డి ,వార్డు మెంబర్లు భీముడి విజయ, తూర్పాటి ఐలయ్య, భనువారి తిరుపతమ్మ, పొడిశెట్టి బ్రహ్మం, మీనుగు దేవేందర్ ,శీలం కవిత, పరిషవేణి కుమారస్వామి, పరిష బోయిన స్వరూప, శీలం రాకేష్, గంగారం నాగలక్ష్మి, బొల్లారం ప్రత్యూష లను పాఠశాల ఉపాధ్యాయ బృందం, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్, అంగన్వాడీ టీచర్స్ ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు లకావత్ దేవా కంచరాజు కుమార్ పుల్లూరి రామకృష్ణ, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ కందికట్ల రమ, అంగన్వాడీ టీచర్స్ భీముడి లక్ష్మీ, నందిపాటి సంధ్య పాల్గొన్నారు.

## జిల్లా స్థాయిలో గెలుపొందిన విద్యార్థికి ఉపాధ్యాయుల చిరు బహుమతి

### - విద్యార్థులందరికీ ఆదర్శంగా నిలిచిన ఎస్ దీక్షిత్



నెల్లికుదురు జనవరి 24 మేజర్ న్యూస్(సూర్య) జాతీయఓటర్ల దినోత్సవం పురస్కరించుకొని జిల్లా విద్యాశాఖ అధికారి ఆదేశానుసారం నిర్వహించిన ప్రతిభ పోటీలలోజిల్లా స్థాయిలో గెలుపొందిన ఆదర్శ పాఠశాల9వ తరగతి విద్యార్థి సింగరందీక్షిత్ కిశనివారం పాఠశాల ప్రిన్సిపల్ ఉపేందర్ రావ్ ఆధ్వర్యంలోబహుమతిని అందజేశారు.అనంతరం ప్రిన్సిపాల్ మాట్లాడుతూ జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహించిన ప్రతిభ పోటీలలో మండల స్థాయిలో ప్రథమ బహుమతి గెలుచుకొని జిల్లా స్థాయికి ఎంపికై జిల్లా స్థాయిలో కూడా ప్రథమ బహుమతి గెలుచుకున్నందుకు, పాఠశాల పేరును జిల్లా స్థాయికి చేర్చినందుకు విద్యార్థి దీక్షిత్ ను ప్రశంసించారు.ప్రతి విద్యార్థి ఇలాగే ప్రతి పోటీలో పాల్గొని విజయాన్ని సాధించాలని విద్యార్థులు అందరికీ దీక్షిత్ ఆదర్శంగా నిల్చున్నాడని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందంనవీన్ కుమార్,యుగేందర్, రామ నరసయ్య యాకాంబరం,కుటుంబరావు, చంద్రు నాయక్,లక్ష్మణ్ సింగ్,పి ఈ టి కొమురయ్య,షహనాజ్,అంజుమ్ సుల్తానా ఉన్నారు.

## అందరికీ ఆప్తుడైన వద్దిరాజు జన్మదిన వేడుకలు



నెల్లికుదురు జనవరి 24 మేజర్ న్యూస్(సూర్య) అందరికీ ఆప్తుడైనటువంటి రాజ్యసభ సభ్యులు వద్దిరాజురవిచంద్ర జన్మదిన వేడుకలుమరెన్నో జరుపుకోవాలనిమున్నూరు కాపు సంఘ మండల అధ్యక్షులుసలుగు హనుమంతుఅన్నారు. మండల మున్నూరుకాపు సంగం ఆధ్వర్యంలోశనివారం మండల కేంద్రంలోని అతిథిగృహంలోమండల మున్నూరుకాపు సంగం ఆధ్వర్యంలో రాజ్య సభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర గారి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించి,కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు.ఈ కార్యక్రమం లో మండల మున్నూరుకాపుసంగం కార్యదర్శి పాశం రమేష్, జిల్లా మున్నూరు కాపు సంగం కోశాధికారి యాసం రమేష్, సర్పంచ్ లు పులి వెంకన్న, బండి శ్రీనివాస్, యాసం సంధ్య రమేష్, రాయిలి భవాని శేఖర్, సంగం రైతు విభాగం జిల్లా ఉపాధ్యక్షులు రాయిలి ఉప్పలయ్య, వార్డ్ సభ్యులు దొడ్ల తిరుపతి, కడారి విజయలక్ష్మి, యాసం వెంకటేశ్వర్లు, బరిగాలసమ్మయ్య,దాసరి రవి,గ్రామఅధ్యక్షులు కనకం కృష్ణయ్య, చెన్నం నాగేశ్వర్ రావు, కొక్కు జాగ్జీవన్, ఆది చందు, వద్ది ముత్తయ్య , కనకం పెద్ద వీరయ్య కనకం వీరయ్య, సలుగు వీరేష్, మద్ది కృష్ణమూర్తి, పుప్పాల ఉపేందర్, సిద్దెంకి సోమయ్య, కనకం శ్రవణ్ కుమార్ పాల్గొన్నారు.

## ఘనంగా బాలికల దినోత్సవం



కొత్తగూడ జనవరి 24 (మేజర్ న్యూస్ (సూర్య) : అంతర్జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా శనివారం రోజున స్థానిక ప్రభుత్వ గిరిజన సంక్షేమ బాలికల పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు బంగారి ఆదిలక్ష్మి అధ్యక్షతన అన్ని రంగాలలో ప్రతిభను కనబరిచిన ఉత్తమ విద్యార్థినిలకు సోషల్ యాక్టివిస్ట్ డాక్టర్ వాసం వీరస్వామి,డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అవార్డు గ్రహీత రేగ పాపయ్య వారిఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.మొదటి బహుమతి ఏ రుచిత పదవ తరగతి ద్వితీయ బహుమతి బి శ్రావణి తొమ్మిదోవ తరగతి, తృతీయ బహుమతి బి సింధు ఎనిమిదవ తరగతి లను ఘనంగా సన్మానించడం జరిగింది .అన్ని రంగాలలో ప్రతిభని కనబరుస్తూ నైతిక విలువలను వొంటబుచ్చుకొని ఆదర్శంగా ఉత్తమ పౌరులుగా నిలవాలని ఈ సందర్భంగా పిల్లలను ఉద్దేశించి సోషల్ యాక్టివేషన్ డాక్టర్ వాసం వీరస్వామి ప్రసంగించడం జరిగింది.ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ మండల కార్యదర్శి బి మంగీలాల్, టీచర్స్ సి హెచ్ రజిత,బి నారాయణ, కే వీరస్వామి, టి శ్రీలత, బి సక్కుబాయి, పి శ్రీలత, ఎం స్వప్న, బి అనసూయ మరియు పి రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

## సమ్మక్క-సారక్క జాతరకు మూడు రోజులు సెలవు మంజూరు చేయాలి

### - ఆదివాసి టీచర్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో మహబూబాబాద్ జిల్లా ఏసిఎల్బి కు వినతి పత్రం



కొత్తగూడ జనవరి 24 (మేజర్ న్యూస్ (సూర్య) : మహబూబాబాద్ జిల్లా ఆదివాసి టీచర్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ముద్రించిన 2026 క్యాలెండర్ ను జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అడిషనల్ కలెక్టర్ (ఏసిఎల్బి)లెనిన్ వత్సల్ టోప్పో ఆవిష్కరించారు. అనంతరం ఆసియా ఖండంలోనే నిర్వహించే అతిపెద్ద గిరిజన జాతర అయినా మేడారం సమ్మక్క సారక్క జాతరకు మూడు రోజులపాటు ప్రభుత్వం సెలవుదినంగా ప్రకటించాలని వినతి పత్రాన్ని అందజేయడం జరిగింది.. ఈ అంశంపై సానుకూలంగా స్పందించిన అడిషనల్ కలెక్టర్ సానుకూలను స్పందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రచార కార్యదర్శి కుర్సం అంజయ్య, రాష్ట్ర కార్యదర్శి మోకాళ్ళ రామచంద్రు, మరియు వాసం నాగేశ్వరావు, జిల్లా అధ్యక్షులు సిద్దబోయిన భిక్షమ్మయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి కల్తీ భాస్కర్, జిల్లా కార్యదర్శిలు కుంజ లక్ష్మినారాయణ,గట్టి సమ్మయ్య, చుంచ రవీంద్ర మండల నాయకులు గీతపల్లి కృష్ణ,వెంకన్న, జబ్బ వీరాస్వామి, మహేందర్, కల్తీ రమేష్ పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ ఎంపీ జన్మదిన వేడుకలు

### - కేక్ కట్ చేస్తున్న లక్ష్మణ్ నాయక్



గార్ల, 24 జనవరి సూర్య (మేజర్ న్యూస్) ఖమ్మం మాజీ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర జన్మదిన వేడుకలు బీ ఆర్ ఎస్ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో స్థానిక ఆ పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమం లో ఆ పార్టీ నాయకులు పానుగంటి రాధా కృష్ణా, మాజీ ఎంపిటిసి శీలంశెట్టి రమేష్, కత్తి సత్యం, మమ్మద్ షఫీ, అనిల్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఓవర్ లోడ్ షార్ట్ సర్క్యూట్ నుండి రక్షణ పొందడానికి బ్రేకర్లు



దేవరుప్పుల జనవరి 24 మేజర్ న్యూస్ (సూర్య): దేవరుప్పుల మండలంలోని చిన్నమడూర్ ఎస్ఎస్‌లో శనివారం విద్యుత్ శాఖ టీఎస్ ఎన్పీడీసీఎల్ సంపత్ రెడ్డి డిఈఈ లక్ష్మీనారాయణ రెడ్డి ఎంఆర్టీ విజయ్ కుమార్ లు అదనపు పవర్ ట్రాన్స్ఫార్మర్ బ్రేకర్ ను ప్రారంభించారు. ఈ ట్రాన్స్ఫార్మర్ వలన రైతులకు, విద్యుత్ పరికరాలకు అంతరాయం కలగకుండా విద్యుత్ సరఫరా చేసేందుకు సులువుగా ఉండడానికి ఏర్పాటు చేయనైనదని పేర్కొన్నారు. ఈ పరికరాలు ఓవర్ లోడ్ లు షార్ట్ సర్క్యూట్ లో నుండి రక్షణ కల్పిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో దేవరుప్పుల ఎడిఈ అనిల్ ఎడిఈ ఎంఆర్టీ ఎడిఈ ఆరఎఈ సింగరాజుపల్లి నర్సింహులు విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

# కేజీకేఎస్ ఆధ్వర్యంలో ప్రజా ప్రతినిధులకు ఘన సన్మానం

- స్థానిక ఎన్నికల్లో గౌడ సంఘం అంతా ఏకమై పని చేసినందుకు రుణపడి ఉంటాం
- కేజీకేఎస్ జిల్లా అధ్యక్షుడు వెంకన్న
- కేజీకెఎస్ మండల అధ్యక్షుడు కారుపోతుల అనిల్ గౌడ్




దంతాలపల్లి,జనవరి 24 మేజర్ న్యూస్ (సూర్య): దంతాలపల్లి మండల కేంద్రంలోని బాలాజీ ఫంక్షన్ హాల్ లో కేజీకెఎస్ మండల అధ్యక్షుడు కారుపోతుల అనిల్ గౌడ్ ఆధ్వర్యంలో శనివారం నూతనంగా ఎన్నుకోబడిన సర్పంచ్,ఉప సర్పంచ్,వార్డు సభ్యులకు ఆత్మీయ సన్మాన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నుకోబడిన ప్రజా ప్రతినిధులను శాలువా,పూలమాలతో ఘనంగా సన్మానించారు. కేజీకేఎస్ నూతన సంవత్సర క్యాలెండర్ను ఆవిష్కరించారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా అధ్యక్షుడు వెంకన్న,రాష్ట్ర నాయకుడు గునిగంటి మోహన్ మాట్లాడుతూ గ్రామ పాలన బాధ్యతను గ్రామస్తుల ఆశలకు అనుగుణంగా నిర్వహించాలని ఆకాంక్షించారు.రాబోవు రోజుల్లో నూతనంగా ఎన్నుకోబడిన సర్పంచ్,ఉప సర్పంచ్,వార్డు సభ్యులు తమ తమ శక్తి మేర గ్రామాల అభివృద్ధికి కృషిచేసి మంచి పేరు ప్రఖ్యాతలను సంపాదించాలని కోరారు. కేజీకేఎస్ మండల అధ్యక్షుడు అనిల్ గౌడ్ మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో గౌడ సంఘం అంతా ఏకమై పనిచేసినందుకు వారికి ఎప్పటికీ రుణపడి ఉంటామని,కేజీకేఎస్ సంఘానికి అండగా ఉంటామని,గీత కార్మికుల సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తామన్నారు. తమపై నమ్మకంతో గెలిపించిన గ్రామ ప్రజలకు కృతజ్ఞతలు తెలుపుతూ గ్రామాల సమస్యల పరిష్కారానికి అందరిని కలుపుకొని సమిష్టిగా పనిచేస్తామని తెలిపారు.కార్యక్రమంలో కుమ్మరికుంట్ల సర్పంచ్ కారుపోతుల సాయిదుర్గ – అనిల్ గౌడ్, ఆగాపేట సర్పంచ్ కొత్త యాకయ్య గౌడ్, నిదానపురం సర్పంచ్ పూజారి రేణుక – జనార్దన్ గౌడ్, వేములపల్లి ఉపసర్పంచ్ ప్రసన్న కుమార్ గౌడ్, రామానుజపురం ఉపసర్పంచ్ మల్లం మౌనిక – శ్రీను, వార్డు సభ్యులు కారుపోతుల జంపయ్య గౌడ్,కొంపెల్లి ఉపేంద్ర – యాకయ్య గౌడ్,నాయకులు చీకటి ఉప్పలయ్య,గుండగాని లింగయ్య ,కొత్త అంతయ్య,గండి వెంకటనారాయణ గౌడ్,సంపేట మల్లేశం,సంపేట రమేష్,యాకయ్య,బిక్షపతి, మహేష్ గౌడ్, కందునూరి యాదగిరి గౌడ్,పాడిశెట్టి భాస్కర్ గౌడ్,గండి ఉప్పలయ్య, మల్లం బిక్షం, వివిధ గ్రామాల కేజీకెఎస్ అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు కార్యవర్గ సభ్యులు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# దాట్ల జంగమహేశ్వర ఆలయంలో శివ దీక్షలు

- లయకారుని రూపం ధరిస్తే మోక్షం కలుగుతుంది
- తొర్రూరు శివ గురు స్వామి



దంతాలపల్లి,జనవరి 24 మేజర్ న్యూస్ (సూర్య): దంతాలపల్లి మండలంలోని దాట్ల గ్రామ జంగమేశ్వర స్వామి ఆలయంలో శనివారం తొర్రూరు శివ గురుస్వామి ఆధ్వర్యంలో ఎనిమిది మంది భక్తులు శివ దీక్షను స్వీకరించారు.శివ స్వాములు ఓం నమః శివాయ నామ స్మరణతో ఆలయ ప్రాంగణం మారుమోగింది. ఈ సందర్భంగా గురు స్వామి మాట్లాడుతూ మానవుడు భగవత్ దీక్ష కలిగి ఉంటే అరిష్టాలు తొలగి,సిరి సంపదలు,సుఖసంతోషాలు కలుగుతాయని, దీక్షలో అత్యుత్తమైనది శివదీక్ష, లయకారుడైన శివుడి రూపం ధరిస్తే మోక్షం కలుగుతుందని అన్నారు. కార్యక్రమంలో శివ దీక్ష స్వాములు కిన్నెర సమ్మయ్య,నరుకుటి రాజా,నరుకుటి పవన్,నరుకుటి గణేష్,నరుకుటి అజిత్,చార్ల మద్దయ్య, కొండపల్లి జంప,పత్తి నాగేశ్వరరావు,గ్రామస్తులు భక్తులు పాల్గొన్నారు.

# ఉచిత గర్భకోశ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

- పశు వైద్యాధికారి డాక్టర్ మనోహర్ కృష్ణకుమార్



మరిపెడ,జనవరి 24,మేజర్ న్యూస్(సూర్య):ఉచిత గర్భకోశ చికిత్స శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని మరిపెడ పశు వైద్యాధికారి డాక్టర్ మనోహర్ కృష్ణ కుమార్ అన్నారు.శనివారం మరిపెడ మండలం బాల్ని ధర్మారంలో జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ, పశుసంవర్ధక శాఖ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ శిబిరానికి ఆయన చికిత్స నిర్వహించారు. అనంతరం పాడి రైతులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ఆవు దూడలు పుట్టే విధంగా తయారుచేసిన సెమెన్ గోపాల మిత్రుల వద్ద అందుబాటులో ఉండి పాడి రైతులు సద్వినియోగం చేసుకోగలరని అన్నారు.ఈ శిబిరంలో 58 పశువులు రాగా 19 ఎదుకు రాని 29 దూడలకు నట్టల నివారణ మందులు పంపిణీ చేశారు. అలాగే 28 గర్భకోశ వ్యాధులు 19 పశువుల సాధారణ చికిత్స అందించడం జరిగింది అన్నారు.దూడపుట్టిన 24 గంటల్లోపు టిటి ఇంజక్షన్ వేయించడం వలన ధనుర్వాతం రాకుండా నివారించవచ్చు అన్నారు. తద్వారా దూడ ఆరోగ్యంగా ఉంటుందని ఎద లక్షణాలు గుర్తించి ఆవులలో వేద కాలం 24 గంటలు ఉంటుంది.గేదెలలో ఎదకాలం 36 గంటలు ఉంటుంది అన్నారు.రైతులు ఆవులు ఉదయం ఎదకు వస్తే సాయంత్రం కృత్రిమ గర్భధారణ చేయించాలన్నారు.అలాగే గేదెలు ఉదయం ఎదవ వచ్చిన సందర్భంలో మరుసటి రోజు ఉదయం కృత్రిమ గర్భధారణ చేయించాలని రైతులను సూచించారు.ఈ శిబిరంలో గ్రామ ఉప సర్పంచ్ బండ వెంకన్న,సిబ్బంది రాంధాన్, రాజేశ్వరి,గోపాలమిత్ర సూపర్వైజర్ అనిల్ రావు, గోపాల మిత్రులు,లక్షాధికారి శ్రీనివాస్,గ్రామ పాడి రైతులు ఈ శిబిరంలో పాల్గొన్నారు.

# నర్సంపేట మున్సిపాలిటీపై బీజేపీ జెండా ఎగరెద్దాం

- బీఆర్ఎస్ దారుణాలు చూశాం..
- ఇప్పుడు కాంగ్రెస్ వైఫల్యాలు చూస్తున్నాం
- నర్సంపేటలో నిజమైన ప్రత్యామ్నాయం బీజేపీయే
- జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్

నర్సంపేట జనవరి 24, సూర్య (మేజర్ న్యూస్) నర్సంపేట మున్సిపాలిటీలో బీజేపీ విజయ సంకల్ప సభలో పాల్గొన్న బిజెపి వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ రానున్న మున్సిపాలిటీ ఎన్నికల నేపథ్యంలో నర్సంపేట నియోజకవర్గ ఎన్నికల వార్డు ఇన్చార్జుల మరియు పోటీకి సిద్ధమైన అభ్యర్థుల విజయ సంకల్ప సభ బిజెపి పట్టణ కార్యాలయంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గోగుల రాణా ప్రతాప్ రెడ్డి అధ్యక్షతన నిర్వహిం చడం జరిగింది.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా బిజెపి జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్, నియోజకవర్గ ఎన్నికల ఇన్చార్జి రావు పద్మ, జిల్లా ఎన్నికల కో కన్వీనర్ కంభంపాటి పుల్లారావు పాల్గొన్నారు.అనంతరం రవికుమార్ మాట్లాడుతూ నర్సంపేట మున్సిపాలిటీ గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పనిచేయాలని నాయకులకు, కార్యకర్తలకు దిశా నిర్దేశం చేయడం జరిగింది. అలాగే కేంద్ర ప్రభుత్వం ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలో ప్రవేశపెట్టిన ప్రతి పథకానికి ప్రతి ఇంటికి చేరవేసేలా ప్రతి కార్యకర్త కంకణబద్ధంగా పనిచేయాలని సూచించారు. బిజెపికి 60 శాతం ఓట్లు వేయించే విధంగా ప్రణాళిక చేసుకోవాలని సూచించారు. గతంలో బీజేపీ ఆధ్వర్యంలో మున్సిపాలిటీ అభివృద్ధికి చేసిన ఉద్యమాలు ప్రజలకు ఒక్కసారి గుర్తుచేసి, ఓటు అడగాలని అన్నారు. రాబోవు ఎన్నికలకు సంబంధించిన కార్యాచరణపై స్థానిక నాయకులతో కలసి చర్చించారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఎన్నికల కో కన్వీనర్ వడ్డేపల్లి నరసింహులు, జిల్లా ప్రధాన కార్యదర్శి బాకం హరిశంకర్, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ తాబేటి వెంకట్ గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు రేసు శ్రీనివాస్, గడల కుమార్, కందిమల్ల మహేష్, జిల్లా కార్యదర్శులు గుడుపూడి రాధాకృష్ణ, గోకే వెంకటేష్, మంద శ్రీనివాస్, ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు పోలేపాక మార్టిన్ లూథర్, యువ మోర్చా జిల్లా అధ్యక్షులు ఎర్రగోల్ల భరత్ వీర్, మండల అధ్యక్షులు గూడూరు సందీప్, జిల్లా నాయకులు బండి సాంబయ్య యాదవ్, కనుకుంట్ల రంజిత్ కుమార్, ఎరుకల రఘునారెడ్డి పొట్టి శ్రీనివాస్ గుప్తా, నియోజకవర్గ నాయకులు శీలం సత్యనారాయణ, జుర్రు రాజు, కొనుముల పృధ్వీరాజ్, పంజర్ల రామ్, పొదిళ్ళ రామచందర్ మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.






# ఎంపీ రవిచంద్ర పుట్టిన రోజు సందర్భంగా రక్తదాన శిబిరం



ఇనుగుర్తి, జనవరి 24, మేజర్ న్యూస్ (సూర్య): బీఆర్ఎస్ రాజ్యసభ సభ్యులు,బీఆర్ఎస్ పార్టీ పార్లమెంటరీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, పెట్రోలియం మరియు సహజ వాయువుల కేంద్ర స్టాండింగ్ కమిటీ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర జన్మదినం సందర్భంగా మండలంలోని వివిధ గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు కేకులు కట్ చేసి ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి వద్దిరాజు రవిచంద్ర పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఇనుగుర్తి మండల కేంద్రంలో బీఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు బేతమల్ల చంద్రయ్య ఆధ్వర్యంలో ఎంపీ వద్దిరాజు రవిచంద్ర పుట్టిన రోజు వేడుకలను జరుపుకున్నారు.అనంతరం ఉప సర్పంచ్ సత్తూరి యాదగిరి వృద్ధులకు దుప్పట్లను పంపిణీ చేశారు. మండల కేంద్రంలో బూర రజనీకాంత్ ఆధ్వర్యంలో దీకొండ వెంకన్న, వద్దిరాజు వెంకటేశ్వర్లు పర్యవేక్షణలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేయగా 43 మంది రక్తదానం చేశారు. వద్దిరాజు రవిచంద్ర పుట్టిన రోజు సందర్భంగా మాజీ పిఏసిఎస్ చైర్మన్ దీకొండ వెంకన్న మండలంలోని అన్ని గ్రామాలలో పర్యటించి రవిచంద్ర పుట్టిన రోజు వేడుకలను విజయవంతం చేశారు. అదేవిధంగా రవి అన్న యువసేన పేరుతో నూతన క్యాలెండర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచులు, ఉప సర్పంచులు, మాజీ సర్పంచులు,మాజీ ఉప సర్పంచులు,బీఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు,బీఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు మరియు కాంగ్రెస్ పార్టీ,నాయకులు కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.




# నర్సంపేట నుండి మేడారం కు ప్రత్యేక బస్సులు

## - డిపో మేనేజర్ ప్రసూన లక్ష్మీ



నర్సంపేట జనవరి 24,సూర్య ( మేజర్ న్యూస్ ) నర్సంపేట బస్ స్టేషన్ నుండి ఈనెల 25 నుండి ఫిబ్రవరి 31 వరకు ప్రత్యేక బస్సులు నడపడం జరుగుతుంది. సుమారు ముప్పైరెండు వేల పైగా ప్రయాణికులు నర్సంపేట నుండి మేడారం జాతరకు ప్రయాణిస్తారని అంచనా, ఇందుకుగాను 145 బస్సులను అందుబాటులో ఉంచడం జరిగింది. పరిస్థితి బట్టి మరిన్ని బస్సులను కూడా అందుబాటులోకి వచ్చేలా ఏర్పాటు చేయడం జరిగింది.ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా బస్సులను అందుబాటులో ఉంచడం జరుగుతుంది. నర్సంపేట నుండి మేడారంకు పెద్దలకు రూ.270 పిల్లలకు రూ.170 గా టికెట్ ధర, కొత్తగూడ నుండి పెద్దలకు 330, పిల్లలకు 200 నిర్ణయించడం జరిగింది. తెలంగాణ ప్రాంతానికి చెందిన మహిళలకు మహాలక్ష్మి ఉచిత ప్రయాణ సౌకర్యం సరియైన ధ్రువీకరణ చూపించి ఎక్స్ ప్రెస్ బస్సుల వరకు ప్రయాణానికి అనుమతించడం జరుగుతుంది.బూత్ కౌంటర్లు ఏర్పాటు చేసి మేడారం జాతరకు తరలి వెళ్లే భక్తులకు సౌకర్యవంతంగా ఉండేలా ప్రత్యేకంగా క్యూలైన్లను ఏర్పాటు చేసి ఎలాంటి ఇబ్బందులు జరగకుండా తగిన చర్యలు తీసుకోవడం, ప్రత్యేక క్యూ లైన్ లను ఏర్పాటు చేసి వాటి ద్వారా భక్తులను బస్సులలో ఎక్కించడం జరుగుతుంది. టికెట్ కౌంటర్లు 24 గంటలు పనిచేస్తాయి. జాతరకు సుమారు400 మందికి పైగా ఉద్యోగులు విధులు నిర్వహించనున్నారు.దూర ప్రాంతాల నుంచి వచ్చే ప్రయాణికుల కోసం తగిన ఏర్పాటు చేయడం తో పాటు త్రాగునీరు, పబ్లిక్ టాయిలెట్స్, తగు సూచనలను, సలహాలను అందించడానికి హెల్ప్ డెస్క్, మెడికల్ సదుపాయంప్రయాణికులకు తగిన ఏర్పాట్లు చేస్తున్నాం అని డిపో మేనేజర్ ప్రసూన లక్ష్మీ తెలియజేసారు.భక్తులు ఆర్టీసీ బస్సులో ప్రయాణం చేయడం ద్వారా అమ్మవార్ల గద్దెల అతి సమీపం వరకు చేరుకుంటారు అని అన్నారు. ఈ అవకాశాన్ని ప్రయాణికులు సద్వినియోగం చేసుకుని అమ్మవార్ల ఆశీర్వాదం పొందగలరని ఆమె కోరారు.

# నెల్లుట్ల గ్రామ పంచాయతీలో సమ్మక్క-సారక్క పోస్టర్ ఆవిష్కరణ

## - సర్పంచ్ నర్సింగ రామకృష్ణ



లింగాలఘణపూర్ జనవరి 24 మేజర్ న్యూస్ (సూర్య) : నెల్లుట్ల గ్రామ పంచాయతీ కార్యాలయంలో శనివారం రోజున మేడారం సమ్మక్క-సారక్క అమ్మవార్ల పోస్టర్‌ను సర్పంచ్ నర్సింగ రామకృష్ణ ఘనంగా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, తెలంగాణ కుంభమేళాగా పిలవబడే మేడారం జాతరను పురస్కరించుకుని గ్రామ ప్రజలందరూ అమ్మవార్ల కృపాకటాక్షాలతో సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. గ్రామంలో భక్తి వాతావరణం నెలకొనేలా పంచాయతీ తరపున అన్ని ఏర్పాట్లు చూస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రొండ్ల శ్రీనివాస్ రెడ్డి, ఉపసర్పంచ్ దామెర కావ్య ప్రభాకర్, గ్రామశాఖ అధ్యక్షుడు బత్తిని అశోక్ గౌడ్, జిల్లా సంయుక్త కార్యదర్శి దామెర నాగరాజు,అలాగే వార్డ్ మెంబర్లు కొయ్యడ అనిల్, వేల్పుల శోభారాణి, గొరిగే సందీప్, బొజ్జం సునీత ప్రభాకర్, బండారి మమత అశోక్, నాయకులు బత్తిని వేణు గౌడ్, కారాబర్ చెరుకు అజయ్ మరియు గ్రామస్తులు, పంచాయతీ సిబ్బంది ఈ కార్యక్రమంలో పాలుపంచుకున్నారు.

# చింతలగట్టు సమ్మక్క సారలమ్మ జాతరకు మంత్రి సీతక్క కు ఆహ్వానం



గూడూరు జనవరి 24 మేజర్ న్యూస్ (సూర్య ): మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించే వట్టి వాగు చింతల గట్టు శ్రీశ్రీ సమ్మక్క సారలమ్మ జాతర రావాలని ఆహ్వానం పలుకుతూ ఆహ్వాన పత్రికను తెలంగాణ రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ శాఖ, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి వర్యులు సీతక్క కు పూజారుల సంఘం అధ్యక్షులు దారం సిద్దు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కత్తి స్వామి, వేంగంపెట గ్రామ ఉప సర్పంచ్ కట్ల భవనీ విష్ణు, జాతర నిర్వహణ కమిటీ సభ్యులు హెచ్ శివా పాల్గొన్నారు.

# సమ్మక్క సారలమ్మ జాతరను అభివృద్ధి చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే

## - ఎమ్మెల్యే రేవూరి కృషితో భక్తులకు సకల సౌకర్యాలు

## - పరకాల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మాదాసి శ్రీధర్



ఆత్మకూరు జనవరి 24, మేజర్ న్యూస్ (సూర్య): సమ్మక్క జన్మస్థానమైన అగ్రంపహాడ్ సమ్మక్క సారలమ్మ జాతరను కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ఎంతో అభివృద్ధి చేశారని పరకాల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మాదాసి శ్రీధర్ అన్నారు. శనివారం హనుమకొండ జిల్లా ఆత్మకూరు మండలం అగ్రంపహాడ్ సమ్మక్క సారలమ్మ వనదేవతలను యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో మాదాసి శ్రీధర్ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం అధ్యక్షుడు మాదాసి శ్రీధర్ మాట్లాడుతూ గత టిఆర?స్ ప్రభుత్వంలో ఎలాంటి అభివృద్ధికి నోచుకోని జాతరను కాంగ్రెస్ ప్రభుత్వంలో పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ప్రభుత్వం నుంచి నిధులు తెచ్చి ఎంతో అభివృద్ధి చేశారని కొనియాడారు. సమ్మక్క సారలమ్మ దర్శనానికి వచ్చే భక్తులకు సకల సౌకర్యాలు కల్పించడమే లక్ష్యంగా పెట్టుకొని ఆదర్శంగా అభివృద్ధి చేసారన్నారు. భక్తులందరూ సమ్మక్క జన్మస్థానంలో దర్శించుకుని వన దేవతలను సమ్మక్క సారలమ్మ ల అనుగ్రహానికి పాత్రులు కావాలని మాదాసి శ్రీధర్ కోరారు. వనదేవతల అనుగ్రహం ఉంటే సుఖ సంతోషాలతో పాటు పాడిపంటలతో ప్రజలు తులతూగాలని వనదేవతలను వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు రేగుల రాజు, మాజీ కోఆప్షన్ మెంబర్ మహమ్మద్ యాకుబ్ పాషా , కాంగ్రెస్ ముఖ్య నాయకులు ఆడెపు సర్వేశం,మాదాసి అనిల్,శీలం రవి, గుండాల నగేష్,ఎండి అక్తర్,రేగుల అనిల్,తిరుపతి,కందగట్ల రవీందర్,గోపు సాయిరాం,రాజేష్, రాఘువ తదితరులు పాల్గొన్నారు.

# అధికార పార్టీ నాయకుల ఇష్టారాజ్యం

## - పట్టించుకోని ప్రజా ప్రతినిధులు

## - నిర్లక్ష్యం నీడలో అధికారులు




ఖానాపూరం జనవరి 24 , సూర్య ( మేజర్ న్యూస్) ఖానాపురం మండలం కొత్తూరు గ్రామం ఆయకట్టు రోడ్డు కొత్తూరు నుండి ద్వారక పేటకు వెళ్లే రోడ్డుపై అధికార పార్టీ 9వ వార్డు మెంబర్ తమ ఇష్టానుసారంగా రోడ్డుపై ఈ విధంగా నీళ్లను వదిలి వేయడంతో రోడ్డు కోతకు గురై తన బావి వద్ద ట్రాక్టర్లు పోవడానికి వరి కోత మిషన్లు పోవడానికి నానా ఇబ్బందులు పడుతున్న రైతులు ఇప్పటికీ రెండు మూడుసార్లు వాట్సాప్ గ్రూప్ లలో విన్నవించుకున్న పట్టించుకునే నాధుడే కరువైపోయాడు.ఇదే విషయమై స్థానిక ప్రజాప్రతినిధులకు అధికారులకు ఎన్ని మార్లు విన్నవించినా కనీసం చూడడం కాదు పట్టింపులేదు తుంగబంధం కాలువ యాసంగి సాగు రావడం మనందరికీ తెలిసిందే ఈ రోడ్డుపై ట్రాక్టర్లు పొలాలు దున్నడానికి పోతూ రోడ్డు గుంతల మయమై రైతులు నడవడానికి పిండి బస్తాలు తీసుకెళ్లడానికి నాన్న ఇబ్బంది పడుతున్నారు. ఈ విషయంపై స్థానిక ప్రజా ప్రతినిధులు కానీ సంబంధిత అధికారులు కానీ చొరవ తీసుకొని సమస్యను పరిష్కరించాలని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఆ రోడ్డుపై వెళ్లే ప్రయాణికుడు జాటోత్ రమేష్ ఒక ప్రకటనలో తెలిపారు.

# ఆదివాసీ రైతులను మోసం చేసిన మొక్క జొన్న కొనుగోలు

# నిర్వాహకుడిపై ఎస్సీ,ఎస్టి అట్రాసిటీ, క్రిమినల్ కేసులు నమోదు చేయాలి

## - ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బమండల అధ్యక్షులు పూనేం సందీప్



కొత్తగూడ, జనవరి 24 (మేజర్ న్యూస్ (సూర్య) ఉమ్మడి కొత్తగూడ మండలం పోగుళ్ల పల్లి లో ఉన్న ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం గంగారం మండలం లో ఉన్న రైతులకు ఇబ్బందిగా ఉండడంతో మండల కేంద్రంలో ఉన్న రైతుల కోసం మర్రి గూడెం లో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సెంటర్ ని ఏర్పాటు చేయడం జరిగింది. ఇటీవల ప్రభుత్వం మర్రిగూడెం లో మొక్క జొన్న కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయడంతో పెద్ద ఎల్లపురం గ్రామానికి చెందిన గుండాగని శ్రీను మొక్కలు కొనుగోలు చేసే బాధ్యతలుతీసుకున్నారు. దళారుల చేతిలో మోసపోకుండా రైతులు ప్రభుత్వం ప్రకటించే మద్దతు ధర తో రైతులకు న్యాయం జరుగుతుంది అని భావించిన గంగారం మండలశీ లో ఉన్న ఆదివాసీ రైతులు కొనుగోలు కేంద్రంలో భారీగా మొక్కలు పోశారు. గంగారశీ మండలం మర్రిగూడెం లో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని సాంకేతిక లోపం తో పెద్ద ఎల్లపురం గ్రామానికి చెందిన గుండగని శ్రీను తన గ్రామానికి కొనుగోలు కేంద్రాన్ని తరలించుకోవడం జరిగింది. కొనుగోలు కేంద్రంలో మక్కలు పోసిన ఆదివాసీ రైతుల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకొని మక్కల కంట తూకం లో రైతుల వివరాలు ఆన్లైన్ చేసే విషయం లో గోల్ మాల్ చేసి రైతులను మోసం చేసి తన పేరు మీద మక్కలు వేసుకొని మోసానికి పాల్పడిన సదరు మొక్క జొన్న కొనుగోలు నిర్వాహకుడిపై ఎస్సీ ,ఎస్టీ అట్రాసిటీ, క్రిమినల్ కేసులు నమోదు చేసి చట్ట ప్రకారం చర్య తీసుకొని శిక్షశీచాలి. కొనుగోలు నిర్వాహకుడి చేతిలో మోసపోయిన ఆదివాసీ రైతులకు న్యాయం చేయాలనీ ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ కొత్తగూడ మండల అధ్యక్షులు పూనేం సందీప్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఏజెన్సీ ప్రాంతానికి వలస వచ్చిన గిరిజనేతరులు ఏజెన్సీ ప్రాంత హక్కులు చట్టలకు విఘతం కలిగించడమే కాకుండా కొందరు గిరిజనేతరులు వ్యాపారాలు నిర్వహిస్తూ ఆదివాసీలను అడ్డంగా దోచుకుంటున్నారు. దళారులను నమ్మి మోస పోకూడదు అని ప్రభుత్వ కొనుగోలు కేంద్రంలో మక్కలు పోస్తే ఇక్కడ కూడా మోసం చేస్తే ఇక ఆదివాసీలకు రక్షణ ఎలా అని అసలు ఏజెన్సీ ప్రాంతంలో అధికారుల పర్యవేక్షణ ఉన్నట్ట? లేనట్టా? అని ప్రశ్నించారు. ఏజెన్సీ ఏరియా లో విధులు నిర్వహించే అధికారులు తు తు మంత్రాంగ వ్యవహరించడం వల్లే వ్యాపారులు మోసలకు పాల్పడుతున్నారు. ప్రభుత్వ యంత్రాంగం ఏజెన్సీ ఏరియా లో విఫలం అవుతుంది అని ఘాటుగా అన్నారు. ప్రభుత్వం భవిష్యత్తులో నిర్వహించె సంక్షేమ కార్యక్రమాల నిర్వహణ మొదలగువాటిలో గిరిజనేతరులకు కాకుండా ఆదివాసీ నిరుద్యోగ యువకులకు అవకాశం కల్పించాలి అని అన్నారు. ఏజెన్సీ ఏరియా లో ఇటువంటి మోసాలు మళ్ళీ మళ్ళీ పునరావృతం కాకుండా ఆదివాసీలు అప్రమత్తం గ ఉండాలి అని అధికారులు గట్టి చర్యలు తీసుకోవాలి లేని యెడల ఉమ్మడి కొత్తగూడ మండలం లో ఉన్న ఆదివాసీలు అగ్రహానికి లోనై తిరుగుబాటు చేయక తప్పదాని హెచ్చరించారు.

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలపై సమీక్ష



భీమదేవరపల్లి, జనవరి 24(మేజర్ న్యూస్ సూర్య): భీమదేవరపల్లి గ్రామ పంచాయతీలో శనివారం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల పురోగతిపై సమీక్ష సమావేశం నిర్వహించారు. సర్పంచ్ మాచర్ల కుమారస్వామి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి ఎంపీడీవో వీరేశం ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఇప్పటివరకు ఇళ్ల నిర్మాణాన్ని ప్రారంభించని లబ్ధిదారులను పిలిపించి, వెంటనే పనులు మొదలుపెట్టాలని సూచించారు. అలాగే నిర్మాణం ప్రారంభించిన ఇళ్లను నిర్ణీత గడువులో పూర్తి చేయాలని తాపీ మేస్త్రీలకు ఆదేశించారు. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను సమయానికి సాధించాలంటే అధికారులు, లబ్ధిదారులు సమన్వయంతో పనిచేయాలని ఎంపీడీవో వీరేశం పేర్కొన్నారు. ఈ సమావేశంలో హౌసింగ్ ఏఈ జనార్ధన్, ఉపసర్పంచ్ ఐలయ్య, గ్రామ సెక్రటరీ రాజు, వార్డు సభ్యులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## గురువు కుటుంబానికి చేయూతగా నిలిచిన విద్యార్థులు



నెల్లికుదురుజనవరి24మేజర్ న్యూస్(సూర్య) చదువు నేర్పిన గురువు మృతి చెందడంతో వారి కుటుంబానికి చేయూతగా నిలవాలని 2007 ఎనిమిది సంవత్సర విద్యార్థులు ముందుకోచ్చారు. శనివారం మండలంలోనిశ్రీరామగిరి గ్రామానికి చెందిన సీనియర్ జర్నలిస్టు మద్దెల శ్రీనివాస్ మృతి చెందడంతో వారిపైఉన్న అభిమానానికిశాంతినికేతన్ విద్యార్థులు వారి కుటుంబానిక 50వేల 500 రూపాయలను 25 మంది మిత్రులు కలిసి అందజేశారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతి తెలిపారు. విద్య నేర్పిన సమయంలోనే గురువుతో పంచుకున్న స్మృతులను తలుచుకొని విలపించారు. ఈ కార్యక్రమంలో గోపగాని వినయ్ కుమార్, గొట్టిముక్కుల ప్రణీత్ రెడ్డి,మల్లం యాకయ్య,పెరుమాండ్ల జగన్,వరిపెల్లి వెంకటేష్,కత్తుల రాజు,పెరుమాండ్ల ప్రదీప్,సందీప్, ఆలేటి శ్రీకాంత్, సందీప్, శ్రావణ్ కుమార్,సందీప్ కుమార్,దివ్య తదితరులు ఉన్నారు.

## జంతు సంక్షేమ పక్షోత్సవాలు

### - ఉచిత గర్భకోశ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

### - పశు వైద్యాధికారి డాక్టర్ నౌషిని







దంతాలపల్లి,జనవరి 24,మేజర్ న్యూస్ (సూర్య): దంతాలపల్లి మండలం బీరిశెట్టిగూడెం గ్రామ సర్పంచ్ జెట్టి మహేశ్వరి - ఆజాద్ చంద్రశేఖర్ అధ్యక్షతన పశుసంవర్ధక శాఖ మండల పశు వైద్యాధికారి డాక్టర్ నౌషిని ఆధ్వర్యంలో జంతు సంక్షేమ పక్షోత్సవ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉచిత గర్భకోశ చికిత్స శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. 19 కుక్కలకు ఉచిత యాంటీ రేబిస్ టీకాలు, ఉచిత గర్భ కోశ వ్యాధి చికిత్సలో భాగంగా 12 గేదెలకు,11 ఆవులకు, సాధారణ చికిత్సలో భాగంగా 46 పశువులకు,27 దూడలకు ఉచిత నట్టల నివారణ మందులను పంపిణీ చేసినట్లు తెలిపారు. దూడ పుట్టిన 24 గంటల్లోపు టిటి ఇంజక్షన్ వేయించడం వలన ధనుర్వాతం రాకుండా నివారించవచ్చని,తద్వారా దూడ ఆరోగ్యంగా ఉంటుందని ఎద లక్షణాలు గుర్తించి ఆవులలో ఎద కాలం 24 గంటలు ఉంటుందని,గేదెలలో ఎదకాలం 36 గంటలు ఉంటుందన,రైతులు ఆవులు ఉదయం ఎదకు వస్తే సాయంత్రం కృత్రిమ గర్భధారణ చేయించాలని,గేదెలు ఉదయం ఎదకు వచ్చిన సందర్భంలో మరుసటి రోజు ఉదయం కృత్రిమ గర్భధారణ చేయించాలని రైతులను సూచించారు. కార్యక్రమంలో సిబ్బంది యాకేష్ ఖన్నా, బక్క రాములు, వెంకన్న,యాకూబ్ పాషా తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ బాలికా దినోత్సవం

### - బాలికల చేతుల్లో పాఠశాల పాలన



గూడూరు జనవరి 24 మేజర్ న్యూస్ (సూర్య ): మండలంలోని ఎంపీపీఎస్ బీర్బల్ తండా ప్రాథమిక పాఠశాలలో 'జాతీయ బాలికా దినోత్సవం పురస్కరించుకొని బాలికలచే పాఠశాల నిర్వహణ కార్యక్రమాన్ని అత్యంత ఉత్సాహంగా నిర్వహించారు. ఈ వినూత్న కార్యక్రమంలో భాగంగా పాఠశాల విద్యార్థినులు మండల విద్యాశాఖ అధికారిగా, ప్రధానోపాధ్యాయులుగా ఉపాధ్యాయులుగా బాధ్యతలు చేపట్టి పాఠశాల పాలనను అద్భుతంగా నిర్వహించి అందరినీ ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన గుండెంగ ఎంపీయూపీఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏం రాజు మాట్లాడుతూ.. విద్యార్థినులు తమలో ఉన్న నాయకత్వ లక్షణాలను వెలికితీయాలని కోరారు. బాలికలు చదువుతో పాటు అన్ని రంగాల్లో, ఇతర సామాజిక కార్యక్రమాల్లో ముందుండాలని ఆయన ఆకాంక్షిస్తూ విద్యార్థులను దీవించారు. ?అతిథులుగా హాజరైన నీలం రమేష్ సదిరం అనిల్ కుమార్ గారు కూడా విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. నీలం రమేష్ గారు మాట్లాడుతూ, "నేటి బాలికలే రేపటి దేశ పౌరులని, ఇలాంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థులకు బాధ్యతలపై అవగాహన పెరుగుతుందని" పేర్కొన్నారు. అనిల్ కుమార్ మాట్లాడుతూ ఆడపిల్లలు ఆత్మవిశ్వాసంతో ముందడుగు వేయాలని, నాణ్యమైన విద్య ద్వారానే సమాజంలో గొప్ప మార్పు సాధ్యమవుతుందని" తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు సోనబోయిన రవిచంద్ర గారు మాట్లాడుతూ, బాలికా సాధికారతను ప్రోత్సహించడమే మా లక్ష్యమని, విద్యార్థులు ఉపాధ్యాయులుగా బాధ్యతలు చేపట్టిన తీరు చాలా గర్వకారణంగా ఉందనిఅన్నారు. భవిష్యత్తులో కూడా విద్యార్థులకు ఇటువంటి స్ఫూర్తిదాయక కార్యక్రమాలు నిర్వహిస్తామని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## ఎక్స్పర్ట్ టాక్ ప్రసంగం విద్యార్థులలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించింది

### - ప్రిన్సిపాల్ ఉపేందర్ రావ్

### - జాతీయ ఉత్తమ ఉపాధ్యాయురాలు పవిత్రతో విద్యార్థులకు అవగాహన



నెల్లికుదురు జనవరి 24 మేజర్ న్యూస్(సూర్య) ఉపాధ్యాయులతో చర్చిస్తూ విద్యార్థులువిద్య నైపుణ్యాన్ని పునికి పుచ్చుకోవాలని ప్రిన్సిపల్ ఉపేందర్ రావన్నారు. శనివారంమండలకేంద్రంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాల (టీజీఎంఎస్)లో విద్యార్థుల సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా నిపుణుల తో ఎక్స్పర్ట్ టాక్ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్రానికి చెందిన జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత శ్రీమతి మారం పవిత్ర ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి ప్రేరణాత్మకంగా మాట్లాడుతూ విద్యార్థులకు లక్ష్య నిర్ధారణ ప్రాముఖ్యతను వివరించి, జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించేందుకు క్రమశిక్షణ, కష్టపాటు అవసరమని సూచించారు. అలాగే పొగతాగడం వల్ల ఊపిరితిత్తులకు కలిగే నష్టాన్ని ప్రత్యక్ష ప్రయోగాల ద్వారా విద్యార్థులకు అవగాహన కల్పించారు. అదనంగా బాలికా విద్య, బాలికల సాధికారతపై ప్రత్యేకంగా మాట్లాడి, అమ్మాయిలు చదువుతోనే స్వతంత్రంగా ఎదగగలరని, సమాజ నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తారని వివరించారు. ప్రిన్సిపల్ ఉపేందర్ రావ్ మాట్లాడుతూ ఆమె ప్రసంగం విద్యార్థుల్లో చైతన్యం, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించిందని,ఇంతటి గొప్ప వ్యక్తి మా పాఠశాలను సందర్శించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. విద్యార్థుల భవిష్యత్తుకు దిశానిర్దేశం చేసే ఇలాంటి కార్యక్రమాలు మరిన్ని నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# ఆగ్రంపాడులో ప్రత్యేక పూజలు నిర్వహించిన కొలను, డాక్టర్ పగడాల

## - ఆగ్రంపాడు శ్రీ సమ్మక్కసారలమ్మల జాతరకు ప్రత్యేక నిధులు కేటాయించకపోవడం దురదృష్టకరం



ఆత్మకూరు జనవరి 24, మేజర్ న్యూస్ (సూర్య): పరకాల నియోజకవర్గం ఆత్మకూరు మండలంలోని మినీ మేడారం గా పిలువబడే అగ్రంపహాడ్ జాతరకు బీజేపీ ఆత్మకూరు మండల శాఖ అధ్యక్షులు ఉప్పుగళ్ల శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు కొలను సంతోష్ రెడ్డి మరియు బిజెపి పరకాల కంటెస్టెడ్ ఎమ్మెల్యే డాక్టర్ పగడాల కాళీ ప్రసాద్ రావు సందర్శించి అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం మాట్లాడుతూ లక్షలాదిమంది భక్తులు దర్శించుకునేటువంటి ఈ జాతరకు ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయించకపోవడం దురదృష్టకరం అన్నారు. అసంపూర్తిగా నిర్మించినటువంటి మరుగుదొడ్లను పరిశీలించి జాతరకు వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా త్రాగునీరు మరియు స్నాన ఘట్టాలు మరియు మరుగుదొడ్లు,నీటి వసతి ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. జాతర చుట్టూ ఉన్నటువంటి వ్యవసాయ భూములను భక్తుల సౌకర్యార్థం రైతులకు పరిహారం ఇప్పించి జాతరకు వినియోగించుకుంటే బాగుండేదని అభిప్రాయపడ్డారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఉప్పుగళ్ల శ్రీకాంత్ రెడ్డి ,జిల్లా ప్రధాన కార్యదర్శి దసంద్ర మధు ,జిల్లా ఉపాధ్యక్షులు రాదారపు శివకుమార్, జిల్లా కౌన్సిల్ సభ్యులు గట్టు వేణు గౌడ్,చౌల్లపల్లి సర్పంచ్ మోరే రాజేశ్వరరావు, మాజీ సర్పంచ్ గుల్లపెల్లి వెంకన్న ,మాజీ మండల అధ్యక్షులు ఇర్సడ్ల సదానందం ,బలవంతుల రాజు ,మండల ప్రధాన కార్యదర్శి రవ్వ శివప్రసాద్ ,ఉపాధ్యక్షులు పూజారి రవి ,పీసాల సాంబయ్య, వజ్ర రవికుమార్, కోశాధికారి జక్కుల మహేందర్, మహిళా మోర్చా అధ్యక్షురాలు వేములపల్లి శ్రీలత ,బీజేవైఎం మండల అధ్యక్షుడు పోరెడ్డి ప్రదీప్ రెడ్డి ,మాటేటి మహేందర్, ఆవుల వెంకన్న,బొరిగం వీరన్న,యాదగిరి,సుమన్ వివిధ గ్రామాల బూత్ అధ్యక్షులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# బాలికల హక్కులపై అవగాహన ర్యాలీ

## - వంగర పీహెచ్సీ పరిధిలో బాలికా దినోత్సవ వేడుకలు



భీమదేవరపల్లి, జనవరి 24(మేజర్ న్యూస్ సూర్య): జాతీయ బాలికా దినోత్సవాన్ని పురస్కరించుకుని వంగర ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పీవీ రంగారావు పాఠశాలలో విద్యార్థినులకు బాలికా దినోత్సవ ప్రాముఖ్యతను వివరించారు. బాలికలు నేటి సమాజంలో అన్ని రంగాల్లో ప్రతిభ కనబరుస్తూ ముందుకు సాగుతున్నారని, ఎదురయ్యే సమస్యలను ధైర్యంగా ఎదుర్కొని తమ లక్ష్యాలను సాధించాలని సూచించారు. అనంతరం బాలికల హక్కులు, లింగ సమానత్వంపై అవగాహన కల్పించేలా ర్యాలీ నిర్వహించారు. అలాగే రత్నగిరి గ్రామంలో సర్పంచ్ వంగ తిరుమల సురేష్ ఆధ్వర్యంలో ప్రత్యేక అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో లింగ వివక్షకు తావు లేదని, ఆడపిల్లైనా, మగపిల్లైనా సమానమేనని ప్రజలకు వివరించారు. పుట్టబోయే బిడ్డ లింగాన్ని తెలుసుకొని భ్రూణహత్యలకు పాల్పడటం చట్టరీత్యా నేరమని తెలిపారు. ఆడపిల్ల భారమేమీ కాదని, దేవుడు ఇచ్చిన వరమని ప్రజలకు స్పష్టంగా తెలియజేశారు. ఈ కార్యక్రమాల్లో డాక్టర్ రెహమాన్, ప్రిన్సిపల్ అఫ్రిన్ సుల్తానా, సూపర్వైజర్ మోహన్, ఏఎన్ఎం స్వరూప, ఆశా కార్యకర్తలు,స్టాఫ్ నర్స్ హారిక తదితరులు పాల్గొన్నారు.

# మామిడి రైతులకు ప్రభుత్వ రాయితీలపై అవగాహన





భీమదేవరపల్లి, జనవరి 24(మేజర్ న్యూస్ సూర్య): ఉద్యాన, పట్టు పరిశ్రమ శాఖ-హనుమకొండ ఆధ్వర్యంలో సమగ్ర ఉద్యాన పంటల అభివృద్ధి మిషన్ (ఎం ఐ డి హెచ్)లో భాగంగా శనివారం ముల్కనూర్ సొసైటీ నేతృత్వంలో భీమదేవరపల్లి మండల మామిడి రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కేవీకే జమ్మికుంట శాస్త్రవేత్త డా. జి. వేణుగోపాల్ మాట్లాడుతూ మామిడి పూత దశలో తీసుకోవాల్సిన సమగ్ర యాజమాన్య పద్ధతులపై రైతులకు వివరించారు. పూత దశలో సస్యరక్షణకు వేప నూనె (15,000 పిపిఎం) లీటరు నీటికి 5 మిల్లీలీటర్లు కలిపి పిచికారి చేయాలని సూచించారు. అలాగే ఇమిడాక్లోప్రిడ్ 0.3 మిల్లీలీటర్లు, ఎసిఫేట్ 1.5 గ్రాములు లీటరు నీటికి కలిపి పిచికారి చేయవచ్చని తెలిపారు. పూత ముందుగా రావడానికి సమగ్ర ఎరువులు, నీటి యాజమాన్యం ఎంతో కీలకమని పేర్కొన్నారు. జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమ అధికారిని జి. అనసూయ మాట్లాడుతూ మామిడి రైతులకు ప్రభుత్వం అందిస్తున్న పథకాలు, మామిడి నాణ్యత పెంపొందించేందుకు అనుసరించాల్సిన ఉత్తమ యాజమాన్య పద్ధతులపై అవగాహన కల్పించారు. ఫ్రూట్ కవర్స్ వినియోగం ద్వారా మామిడి నాణ్యత పెరిగి మంచి ధర వచ్చే అవకాశం ఉందని తెలిపారు. ఇందుకు ప్రభుత్వం ఎకరానికి రూ.10,000 రాయితీ అందిస్తున్నట్లు చెప్పారు. హనుమకొండ డివిజన్ ఉద్యాన అధికారి సుస్మిత మాట్లాడుతూ ఉద్యాన శాఖ ద్వారా పండ్ల తోటలు, కూరగాయలు, ఆయిల్ పామ్ సాగు, డ్రిప్ ఇరిగేషన్?కు అందిస్తున్న రాయితీల వివరాలను వివరించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి పద్మ, ఉద్యాన విస్తరణ అధికారి దేవరాజ్, వ్యవసాయ విస్తరణ అధికారి కమల్ హాసన్, సొసైటీ ఏజీఎం సతీష్, సొసైటీ వ్యవసాయ అధికారులు, ఎరిస్ కంపెనీ ఆర్ఎం పున్నం చందర్‌తో పాటు మండలంలోని వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# ఘనంగా బాలికల దినోత్సవ వేడుకలు

## - ప్రభుత్వ పాఠశాలకు కుట్టు మిషన్ల వితరణ





పెద్దవంగర; జనవరి 24; (సూర్య న్యూస్); పెద్దవంగర మండలంలోని అవుతాపురం గ్రామం పీఎంశ్రీ జెడ్ పి హెచ్ ఎస్ నందు బాలికల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బాలికల సాధికారతపై వ్యాసరచన ఉపన్యాస చిత్రలేఖన పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ డాక్టర్స్ సుంకరనేని నాగమణి హాజరై లయన్స్ క్లబ్ ఆఫ్ తొర్రూర్ వారిచే రెండు కుట్టు మిషన్లను శనివారం వితరణ చేశారు. ఈ సందర్భంగా నాగమణి మరియు పిఎంశ్రీ జెడ్ పి హెచ్ ఎస్ అవుతాపురం పాఠశాల ప్రధానోపాధ్యాయులు కళాధర్ మాట్లాడుతూ బాలికల భవిష్యత్తుకు బంగారు బాట వేసేదే పాఠశాల విద్యా అని, చెడు వ్యసనాలకు బానిసలై చదువును ఉజ్వల భవిష్యత్తును చెడగొట్టుకోవద్దని సూచించారు. లయన్స్ క్లబ్ సేవలు మరువలేనివని, ముఖ్యంగా ప్రభుత్వ పాఠశాలల్లో ఎన్నో రకాల సేవ నిర్వహించడం గొప్ప విషయం అని అన్నారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ కోశాధికారి శ్రీనివాస్ మాట్లాడుతూ లయన్స్ క్లబ్ ద్వారా ఇప్పటివరకు 940 కార్యక్రమాలు చేశామని, అందులో 800 వరకు ప్రభుత్వ పాఠశాలలో వివిధ రకాలుగా సేవలు అందించామని సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శి మూడుపు రవీందర్ రెడ్డి పాఠశాల ఉపాధ్యాయులు గంగిశెట్టి రమేష్ కుమార్, సింహాద్రి, సమ్మయ్య, సురేందర్, సోమయ్య, రామతార, శిల్ప, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# గొడుగులను ,దుప్పట్లను పంపిణీ చేసిన ఏరుకొండ



ఆత్మకూరు జనవరి 24, మేజర్ న్యూస్ (సూర్య): ఆత్మకూరు మండలంలోని గుడెపాడు బస్టాండ్ వద్ద ఆత్మకూర్ లయన్స్ క్లబ్ అధ్యక్షుడు, కాంగ్రెస్ పరకాల నియోజకవర్గం సేవాదళ్ అధ్యక్షుడు ఏరుకొండ రవీందర్ గౌడ్ ఆధ్వర్యంలో అరటి పండ్లు అమ్మే వారికి గొడుగులను పంపిణీ చేశారు. తిరుమలగిరి గ్రామంలో వృద్ధులకు దుప్పట్లను పంపిణీ చేసి నట్లు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదవారికి సహాయం చేయడంలో తన వంతు సహాయంగా ముందుకు వచ్చి సేవా కార్యక్రమాలు నిర్వహి స్తున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో తిరుమలగిరి సర్పంచ్ బూర దేవేంద్ర- రాజేందర్,లయన్స్ క్లబ్ రాజు, సోమయ్య, అనిత, దేవేందర్,రామకృష్ణ, టీ.సత్యనారాయణ,నాగ బండి శివప్రసాద్,పాపని రవీందర్, రేవూరి దేవేందర్ రెడ్డి,బాదం వెంకటేశ్వర్లు,లయన్స్ క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి చేయూతనందించిన పొనుగోడు సర్పంచ్



గూడూరు జనవరి 24 మేజర్ న్యూస్ (సూర్య ): మండలంలోని పొనుగోడు గ్రామపంచాయతీ పరిధిలోని మెరుగు ఎల్లయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా పొనుగోడు సర్పంచ్ బానోతు మమతా భాస్కర్, ఉప సర్పంచ్ బొల్లి కొండ సరిత మధు లు మృతుని కుటుంబాన్ని పరామర్శించి 50 కేజీల బియ్యాన్ని అందించారు ఈ కార్యక్రమంలో పొన్నూరు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు ముదురు పురుషోత్తం,కుండే బీరయ్య, కాలే శ్రీశైలం,నీలా రమేష్,ఎండి జానీ, చిన్నమయ్య, పాల్గొన్నారు.

# పాఠశాల అభివృద్ధి గ్రామానికి మైలురాయి

- పాఠశాల అభివృద్ధికి దాతల సహాయం అభినందనీయం
- ఆడపిల్లల రక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత
- డాక్టర్ రాంప్రతాప్ రెడ్డి ఆర్థిక సహాయంతో రూ.25వేల టీషర్టుల బహూకరణ
- తహశీల్దార్ రమేష్ బాబు




నర్సింహులపేట,జనవరి24 సూర్య మేజర్ న్యూస్. పాఠశాల అభివృద్ధి గ్రామానికి మైలురాయి, ఆడపిల్లల రక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలని తహసిల్దార్ రమేష్ బాబు అన్నారు. శనివారం మండలంలోని పదమటిగూడెం గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాలలో జాతీయ బాలికా దినోత్సవాన్ని ప్రధానోపాధ్యాయుడు ఎర్ర పూర్ణ చందర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. గ్రామానికి చెందిన పాతూరి వెంకట్ రెడ్డి సోదరి సుగుణ దేవి స్మారకర్థం వారి కుమారుడు డాక్టర్ రాంప్రతాప్ రెడ్డి రూ. 25 వేల ఆర్థిక సహాయంతో విద్యార్థులందరికీ ఉచితంగా టీషర్టుపంపిణీ చేశారు. ఈ సందర్భంగా తహశీల్దార్ రమేష్ బాబు మాట్లాడుతూ.. ప్రజల్లో చైతన్యం వస్తేనే ఆడపిల్లల హక్కుల పరిరక్షణ సాధ్యమవుతుందన్నారు. పురుషులతో సమానంగా విస్తృత అవకాశాలు మహిళలకు ఉన్నాయని, ఆడపిల్లల చదువుతోనే ఆ ఇల్లు, ఆ గ్రామం అభివృద్ధి చెందుతుందని అన్నారు. పాఠశాల అభివృద్ధి అనేది గ్రామాభివృద్ధికి మైలురాయి వంటిదని టీ షర్టు బహుకరించిన దాతలు డాక్టర్ రాంప్రతాప్ రెడ్డిని అభినందించారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ ఉషా, విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయ బృందం, గ్రామస్తులు రమేష్ రెడ్డి, వెంకన్న, శ్రీశైలం, లింగన్న, సునీల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## అక్రమ ఇసుక రవాణా చేస్తున్న రెండు ట్రాక్టర్లు సీజ్



దేవరుప్పుల జనవరి 24 మేజర్ న్యూస్ (సూర్య): దేవరుప్పుల మండల కేంద్రంలోని దాదాసాహెబ్ కాలనీలో శనివారం అక్రమ ఇసుక రవాణా చేస్తున్న రెండు ట్రాక్టర్లను పట్టుకున్నట్లు ఎస్ఐ సృజన్ కుమార్ తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం.. దాదాసాహెబ్ కాలనీ సమీపంలోని వాగులో నుండి ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమ ఇసుక రవాణా చేస్తున్న రెండు ట్రాక్టర్ లను పట్టుకొని పోలీస్ స్టేషన్ తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. ఎవరైనా అనుమతులు లేకుండా అక్రమ ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## సంకపెల్లి రాఘవరెడ్డి చిత్రపటానికి నివాళులర్పించిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రమేష్



నర్సింహుల పేట జనవరి24 సూర్య మేజర్ న్యూస్.సంకపెల్లి రాఘవరెడ్డి చిత్రపటానికి పువ్వుల మాల వేసి నివాళులర్పించిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జినుకల రమేష్. ఈ మధ్యకాలంలో మండల కేంద్రానికి చెందిన రిటైర్డ్ టీచర్ సంకపల్లి రాఘవ రెడ్డి స్వర్గస్తులు కగా ఆయన ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు పరామర్శించిన మండల కాంగ్రెస్ నాయకులు.

## మద్దెల శ్రీనివాస్ గౌడ్ దశ దినకర్మకు హాజరైన తోటి స్నేహితులు

- 50వేల రూపాయలు, అరకింటా బియ్యం వారి కుటుంబ సభ్యులకు అందజేత



నర్సింహులపేట జనవరి 24 సూర్య మేజర్ న్యూస్. మద్దెల శ్రీనివాస్ గౌడ్ దశదినకర్మకు హాజరైన తోటి స్నేహితులు. కొద్ది రోజుల కిందట ఆర్థిక సమస్యలతో ఆత్మహత్య చేసుకున్న మా పదవ తరగతి 1993 బ్యాచ్ మిత్రుడు నెల్లికుదురు మండలం శ్రీరామగిరి గ్రామానికి చెందిన మద్దెల శ్రీనివాస్ కుటుంబానికి స్నేహితులు అందరం కలిసి మొత్తం 50 వేల రూపాయలు మరియు అర కింటా బియ్యాన్ని ఈరోజు వారి స్వగృహంలో వారి కుటుంబ సభ్యులకు స్నేహితుల సమక్షంలో అందించడం జరిగింది. ఈ సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలవేసి వారి మరణానికి చింతిస్తూ వారి ఆత్మకు శాంతి చేకూర్చాలని నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో1993 బ్యాచ్ మిత్రులు పాల్గొన్నారు.

## క్రీడలతో.. ఆరోగ్యం-దుర్గా ప్రసాద్

- క్రీడలను ప్రారంభిస్తున్న సర్పంచ్
- హోరా హోరుగా వాలీబాల్ పోటీలు





గార్ల, 24 జనవరి సూర్య (మేజర్ న్యూస్) క్రీడాలతో ఉల్లాసం, ఆరోగ్యంతో పాటు శరీర దారుడ్యం చేకూతుందని గార్ల మేజర్ పంచాయతీ సర్పంచ్ బానోత్ పార్వతి హతీరామ్ నాయక్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ సొసైటీ చైర్మన్ వడ్లమూడి దుర్గా ప్రసాద్ అన్నారు. శనివారం మండల కేంద్రం జీవంజిపల్లి వీధిలో "వాలీబాల్ యూత్ అసోసియేషన్-జీవంజిపల్లి" ఆధ్వర్యంలో మండల స్థాయి పోటీలను వారు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. క్రీడాకారులతో కారాచలనం చేసి పరిచయం చేసుకున్నారు. ఉత్కంఠ భారీతంగా కొనసాగాయి. వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను వెంకటాపురం, సీతంపేట, జీవంజిపల్లి క్రీడాకారులు వారి ప్రతిభ కాంబరిచి గెలుచుకున్నారు. ఈ క్రీడా పోటీలకు ఆ గ్రామ పెద్ద గిన్నారపు సీతారాములు, పెద్దపంగి రాంబాబు, మంగళి కొమరయ్యల తో పాటు క్రీడాకారులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే పై దాడిని ఖండిస్తున్నాం

- తరిగొప్పుల మండల బీఆర్ఎస్ నాయకులు



తరిగొప్పుల జనవరి 24 మేజర్ న్యూస్ సూర్య జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి మీద దాడి ప్రయత్నం చేసిన వారిని చట్టపరమైన చర్యలు తక్షణమే తీసుకోవాలని తరిగొప్పుల మండల బీఆర్ఎస్ నాయకులు అన్నారు మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ శుక్రవారం రోజున జనగామ జిల్లా కేంద్రంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన కార్యక్రమంలో రాష్ట్ర మంత్రివర్యులు దానసరి సీతక్క విచ్చేసిన సందర్భంగా జనగామ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి కొమ్మూరి ప్రతాపరెడ్డి కుమారుడు కొమ్మూరి ప్రశాంత్ రెడ్డి తప్ప తాగి ఎటువంటి ప్రోటోకాల్ లేకున్నా శంకుస్థాపన జరుగుతున్న ప్రదేశంలో కొంతమంది మద్యం సేవించి ఎమ్మెల్యే పై అనుచిత వ్యాఖ్యలు చేసి దాడి ప్రయత్నం చేశారు అట్టివారిని వెంటనే చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని తరిగొప్పుల మండల బీఆర్ఎస్ నాయకులు అన్నారు కనీసం వార్డ్ మెంబర్ కూడా ఎన్నిక కానీ వ్యక్తులు మాట్లాడడం అవివేకమని వారు పేర్కొన్నారు ప్రభుత్వ పాలకులు మరియు అధికారులు కలిసి తరిగొప్పుల మండల కేంద్రంలో ఆరోగ్య కేంద్రం శంకుస్థాప కార్యక్రమం బచ్చన్నపేట మండల కేంద్రంలో ఏర్పాటు చేయడం లో అధికారుల ఆంతర్యం ఏమిటని వారు ప్రశ్నించారు ఈ ప్రభుత్వం యాసంగి రైతు భరోసా ఇప్పటివరకు కూడా ఇవ్వలేదని వారు ప్రభుత్వం పై మండిపడ్డారు ఇప్పటికైనా ప్రభుత్వం చొరవ చూపి వెంటనే రైతులకు రైతు భరోసాను ఇవ్వాలని బీఆర్ఎస్ నేతలు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో అధికార ప్రతినిధి చేలువేలు లింగం భూక్య జుమ్లాల్ మాజీ సర్పంచ్ దామెర ప్రభుదాస్ మాజీ ఎంపీటీసీ తాళ్లపల్లి పోశయ్య గ్రామ శాఖ అధ్యక్షులు అంకం రాజారాం బుస యాదయ్య నేతుల సత్తయ్య బత్తిని సురేందర్ చిలివేరి సతీష్ చింతల జైపాల్ సుంకరి హరీష్ జాటోత్ దిప్లా వివిధ గ్రామాల బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.